

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

గురువారం, 04 సెప్టెంబరు 2025

పేజీలు 12


# నేనొక ధన పిశాచి!

అంతటా ప్రభుత్వ నిబంధనలు తూచ్





ధనం ఇదమ్ జగత్ ఏమో గాని అక్కడంతా ఆ అక్రమ కాసుల వ్యామోహంలో అటు విద్యాశాఖ అధికారులు, పలువురు ప్రభుత్వ బడిపంతుళ్లు డబ్బు డబ్బు డబ్బు అంటూ ఆ ధన పిశాచి వెంబడి పరిగెడుతున్నారు. అంతటా ఆ కోచింగ్ సెంటర్ నిర్వహణలో ప్రభుత్వ నిబంధనలు తూచ్ అంటూనే పేద విద్యార్థులకు అందాల్సిన ప్రభుత్వ నాణ్యమైన విద్యను కాసు వ్యామోహంతో దూరం చేస్తున్నారు. ఉచిత ప్రమోషనల్ క్లాసులు అంటూనే ఒక్కొక్క ప్రభుత్వ టీచర్ గంటకు రూ.20 వేలు రెమ్యునరేషన్ తీసుకుంటున్నారు. ఈ విషయం ఆ విద్యాశాఖ అధికారులకు తెలిసిన ఈ ప్రభుత్వ టీచర్లను ఏమీ చేయరు.

- అక్రమ కాసులతో ప్రభుత్వ బడిపంతుళ్లను, విద్యాధికారులను వశీకరణ
- విద్యాశాఖ ప్రభుత్వ లీకులతో ముందస్తు సోషల్ మీడియాలో ప్రచారాలు
- ప్రభుత్వ పేద విద్యార్థుల నాణ్యమైన విద్యకు విఘాతం
- ఉచిత ప్రమోషనల్, క్లాసులంటూ ఒక్కో గంట క్లాసు చెప్పే టీచర్ కు రూ.20వేలు
- శ్యామ్ కోచింగ్ సెంటర్ లీలలు ఇలా వెలుగులోకి...

శ్యామ్ సారే అధికారులతో మాట్లాడి మా దగ్గర పనిచేసే టీచర్ లను వదిలేస్తే మీకు కాసులు గిఫ్ట్ లు అందిస్తాం. అని అధికారులను వలలో వేసుకున్నారు. ఈ అధికారులు ధన పిశాచికి వశమై ముందస్తుగా ర్యాంకులు తెలియజేస్తూ ఆయన మాత్రమే సోషల్ మీడియాలో పెట్టాలా ప్రచారాలు చేస్తుండడం పలువురిని విస్మయానికి గురిచేస్తుంది. ఏంటి ఇదంతా అనుకుంటున్నారా 'మేజర్ న్యూస్' గతంలోనే పలు కథనాలు ప్రచురించిన శ్యామ్ కోచింగ్ సెంటర్ లీలలే ఇవి. ఇలా తాజా తాజాగా మరొకటి అత్యంత విశ్వసనీయ వర్గాల ద్వారా వెలుగులోకి వచ్చింది.

02

అనంతపురం ఏపీ క్రైమ్, మేజర్ న్యూస్

శ్రీ సత్యసాయి జయంతికి
# పనులు పూర్తి చేస్తాం..

అవసరమైన నిధుల కోసం ప్రతిపాదనలు పంపాం..
: కమిషనర్ క్రాంతి కుమార్..



పుట్టపర్తి. మేజర్ న్యూస్: ఈ ఏడాది నవంబర్ లో జరిగే శ్రీ సత్యసాయిబాబా శత జయంతి వేడుకల సందర్భంగా అవసరమైన పనులు పూర్తి చేస్తామని పుట్టపర్తి మున్సిపల్ కమిషనర్ క్రాంతి కుమార్ పేర్కొన్నారు. బుధవారం ఆయన "మేజర్ న్యూస్ " తో మాట్లాడుతూ శ్రీ సత్యసాయి బాబా జయంతి వేడుకల ప్రారంభం లోపు పడమర గేటు రహదారి నిర్మాణ పనులు పూర్తి చేస్తామని, శానిటేషన్ తో పాటు, వీధి దీపాల నిర్వహణ పక్కాగా చేపడతామని ఆయన తెలిపారు. శ్రీ సత్యసాయి బాబా జయంతి నిర్వహణకు అవసరమైన నిధుల కోసం ప్రతిపాదనలు జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి పంపడం జరిగిందన్నారు. పుట్టపర్తి మున్సిపాలిటీ నందు ప్రస్తుతం మినరల్ ఫండ్ ద్వారా 75 లక్షలు, పుడా ద్వారా 40 లక్షలు, స్టాంపు డ్యూటీ 90 లక్షలు, బిపిఎస్-ఎల్ఆర్ఎస్ ద్వారా రెండు కోట్ల రూపాయల నిధులు ఉన్నాయన్నారు. 1.40 కోట్ల రూపాయలతో పడమర గేటు రహదారి అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని, వీధి దీపాలకు 10 లక్షలు, అత్యవసర రహదారుల నిర్మాణం కొరకు 75 లక్షలు, భూగర్భ డ్రైనేజీలో పూడికతీతకు తొమ్మిది లక్షలు, అండర్ డ్రైనేజీ పంపింగ్ కేంద్రంలో 25 లక్షలతో రెండు కొత్త మోటర్లు, మున్సిపాలిటీ పరిధిలోని 2,3,4,20 వార్డులలో నాలుగు కొత్త బోర్లు వేస్తున్నట్టు తెలిపారు. మిగతా 2లో

# లాఠీ పదోన్నతి అధోగతి!




లాఠీ పట్టి మూడు దశాబ్దాలు దాటింది

రెండు నక్షత్రాల శోభ మూడు నక్షత్రాల మెరుపులతో ఆగిపోయింది.

కానిస్టేబుల్ దూసుకొచ్చి సిఐలుగా మెరిశారు.

ముందు నుంచి వచ్చిన డీఎస్పీలు ఐజీలుగా మారారు.

వెనకనుంచి వచ్చిన కానిస్టేబుళ్లు జెట్ స్పీడుతో సిఐలుగా మెరిశారు. పదోన్నతుల్లో 1995 బ్యాచ్ ఎస్సైలు చేసుకున్న పాపం ఏమిటి?పదోన్నతులు రాకుండా ముందుకెళ్లకుండా అడ్డుకుంటున్న సవాలక్ష సమస్యలు తెలుసుకోవాలంటే ఈ కథనం చదవాల్సిందే..

అయ్యా డీజీపీ దొరా.. కరుణించండి మహాప్రభో..

30 సంవత్సరాలు, పూర్తయినా కూడా ప్రమోషన్లకు నోచుకోని 1995,1996 బ్యాచ్ ఎస్ఐలు.. మొత్తం సుమారుగా 120 మంది ప్రమోషన్లకు నోచుకోని ఎస్ఐలు తీవ్ర అన్యాయం.ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు ఆంధ్రప్రదేశ్ తెలంగాణలో 450 మంది ఎస్సైలుగా బాధ్యతలు చేపట్టారు రాష్ట్రం విడిపోయిన తర్వాత వీరితో పాటు శిక్షణ పొందిన తెలంగాణలో 250 మంది ఎస్సైలుగా విధులు నిర్వహిస్తూ అడ్మినేషన్ గా ప్రమోషన్లు పొంది, అడ్మిన్ ఎస్పీలుగా బాధ్యతలు చేపట్టారు.

03

అనంతపురం ఏపీ క్రైమ్, మేజర్ న్యూస్



మద్యం తాగి విధులకు హాజరైన ఉద్యోగి పై
# చర్యలు తీసుకుంటాం

ఆసుపత్రి తనిఖీ సందర్భంగా వెల్లడించిన డీసీహెచ్ఎస్ సెల్వరాజ్

రాయదుర్గం, మేజర్ న్యూస్: రాయదుర్గం ఏరియా ఆసుపత్రిలో రేడియాలజిస్ట్ మదన్ మద్యం సేవించి దుస్తులు లేకుండా ఎక్స్ రే గదిలో పడుకున్న ఘటన సంచలనం రేపింది. ఈ సంఘటనపై పత్రికల్లో వార్తలు రావడంతో డీసీహెచ్ ఎస్ సెల్వరాజ్ బుధవారం ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాకు వివరాలు వెల్లడించారు. మానసిక సమస్యలు, ఆర్థిక సమస్యల వల్ల మద్యం సేవించానని, ఆ మైకంలో ఆసుపత్రిలో పడుకున్నానని మదన్ ఒప్పుకున్నట్లు తెలిపారు. మరొక్కసారి అలా జరగదని, చేసిన తప్పును క్షమించమని అడిగాడు. ఈ ఘటనపై జరిపిన విచారణ గురించి జిల్లా కలెక్టర్ కు నివేదిస్తామని ఆయన తెలిపారు. అయితే జిల్లా కలెక్టర్ తొలుత ఆ ఉద్యోగిని సస్పెండ్ చేసి, తదుపరి విచారణ జరిపాలని ఆదేశించారు. ప్రస్తుతానికి సస్పెండ్ చేస్తున్నాం. రక్తపరీక్షలకు పంపిన నివేదిక వచ్చిన తరువాత తదుపరి చర్యలు ఉంటాయని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటిండెంట్ మెర్సీ జ్ఞానసుధ, వైద్యులు ఉమా మహేష్ పాల్గొన్నారు.

## రైతు సేవా కేంద్రంలో సిబ్బందితో రివ్యూ సమావేశం..

### మండల వ్యవసాయ అధికారి శుభకర్..



**కూడేరు మేజర్ న్యూస్:** మండలకేంద్రంలోనివ్యవసాయ అధికారి శుభకర్ రైతు సేవా కేంద్ర సిబ్బందితో బుధవారం రివ్యూ మీటింగ్ తీసుకోవడం జరిగినది, ఖరీఫ్ పంటల నమోదు త్వరగా చేయాలని,అన్నదాత సుఖీభవ, ఎన్‌పిసిఐ ఇన్ యాక్టివ్ రైతులు ఆక్టివ్ చేయించుకోవాలని ఎరువులు కావలసిన రైతులతోఇండెంట్ రైజ్ చేయాలని తెలియజేశారు, ఇతర డిపార్ట్మెంట్ యాక్టివిటీస్ గూర్చి చర్చించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యాప్తంగా రైతు సేవా కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మోపిడి గ్రామంలో పొలం పిలుస్తోంది



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండలంలోని మోపిడి గ్రామంలో మండల వ్యవసాయ అధికారి రామకృష్ణుడు బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో రైతులను సమావేశపరిచి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సాగులో ఉన్న వేరుశనగ, వరి పంటలో చీడపీడల సమస్యలు, సస్యరక్షణ చర్యలపై వారికి అవగాహన కల్పించారు. గ్రామ రైతు కుమారస్వామి సాగుచేసిన వేరుశనగ పొలాన్ని ఏవో రామకృష్ణుడు రైతులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పంట 75 రోజుల కాలవ్యవధిలో ఉందని, పంటలో ఆకుపచ్చ తెగులు ఉన్నట్లు గుర్తించి, తెగులు నివారణకు కార్బనిజం ప్లస్ మొనకో జబ్ కలిపిన మిశ్రమాన్ని రెండు గ్రాములు ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి వెంకటనారాయణ, ఎంపీఈఓ శ్యామల, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలపై విజిలెన్స్ తనిఖీలు




**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారుల బృందం బుధవారం స్థానిక వ్యవసాయ అధికారులతో కలిసి పట్టణంలోని ఎరువుల దుకాణాల్లో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఇందులో భాగంగా దుకాణాల్లో యూరియా ఇతర ఎరువుల నిల్వలను పరిశీలించారు. దుకాణాల్లో ఉన్న నిల్వలు రిజిస్టర్లో నమోదైన నిల్వల తేడాలను ఆరా తీశారు. యూరియా కృత్రిమ కొరత సృష్టించకుండా ప్రతి రైతుకు పంపిణీ చేయాలని దుకాణదారులకు ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే ఎరువులను అమ్మాలని లేదంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. దుకాణాలు రికార్డుల్లో తేడాలున్న పలు రకాల ఎరువుల అమ్మకాలను నిలుపుదల చేసినట్లు చెప్పారు. త్రివేణి ఫర్టిలైజర్స్ రూ.30వేలు, విశ్వాస్ ఆగ్రో ఏజెన్సీస్ రూ.21,600లు, శ్రీ మహాలక్ష్మి ఫర్టిలైజర్స్ రూ. 1,62,000లు, శ్రీ రాఘవేంద్ర ఫర్టిలైజర్స్ రూ.59,400లు విలువైన ఎరువుల అమ్మకాలను నిలుపుదల చేసినట్లు విజిలెన్స్ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ డిఎస్పి నాగభూషణం, విజిలెన్స్ ఏవో జె వాసు ప్రకాష్, ఎస్సై నరేంద్ర భూపతి, మండల వ్యవసాయ అధికారి బి రామకృష్ణుడు తదితరులు పాల్గొన్నారు.

## ఆటో బోల్తా పడి యువరైతు దుర్మరణం



**కూడేరు మేజర్ న్యూస్:** కుడేరు మండలం మరుట్ల 1 వ కాలానికి కి చెందిన అనిల్ కుమార్ దుర్మరణం చెందాడు.తన వ్యవసాయ అవసరాల నిమిత్తం అనంతపురం నుంచి మరుట్ల కు డ్రిప్(ల్యాటర్) పరికరాలను ఆటో లో తన స్వగ్రామానికి తీసుకెళుండగా ముద్దలపురం గ్రామం పెట్రోల్ బంక్ దగ్గర ఆటో బోల్తా పడి దుర్మరణం చెందాడు మృతునికి భార్య ప్రియాంకా(22) కొడుకు లిఖిత్(4),మహాలక్ష్మి(2) ఉన్నారు.వ్యవసాయ కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగించేవారు.కుటుంబ పెద్ద దిక్కు కోల్పోయామని భార్య ప్రియాంకా తల్లిదండ్రులు బోరున విలపిస్తున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృదేహాన్ని అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## శ్రీ సత్యసాయి జయంతికి
# పనులు పూర్తి చేస్తాం..

▸▸ మొదటి పేజీ తరువాయి

శానిటేషన్ మరియు త్రాగునీటికి 39 లక్షలు, సానిటేషన్ నిర్వహణకు 25 మంది అదనపు కార్మికుల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. పుట్టపర్తి మున్సిపాలిటీలో సింగల్ యూజ్ ప్లాస్టిక్ నియంత్రణకు కృషి చేస్తామని, అందులో భాగంగా సెప్టెంబర్ 4వ తేదీ నుంచి పుట్టపర్తి మున్సిపాలిటీలో సింగల్ యూజ్ ప్లాస్టిక్ అమ్మకాలు జరిపితే కఠిన చర్యలు తీసుకోబడతాయన్నారు. శ్రీ సత్యసాయి బాబా జయంతి వేడుకల సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలో పరిశుభ్రత నిర్వహణకు 30 లక్షలతో బ్లీచింగ్ పౌడర్, పరకలను కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి కొత్త క్యాంపక్టర్ల కొనుగోలు కోసం 42 లక్షలకు ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. పట్టణ శివారు ప్రాంతాలలో 10 లక్షలతో నూతన వీధి దీపాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, నూతన స్లీపింగ్ మిషన్ కోసం 45 లక్షలకు ప్రతిపాదన పంపడం జరిగిందన్నారు. తాను పుట్టపర్తికి కమిషనర్ గా వచ్చినప్పటి నుంచి 250% పన్నుల వసూలు పెరిగాయని, ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు కోటి రూపాయల పన్నులు వసూలు చేయడం జరిగిందన్నారు. యుజిడి, అక్రమ కనెక్షన్ల పై ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

పుట్టపర్తి పట్టణంలో పందుల సంచారం లేకుండా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అందులో భాగంగా పందుల యజమానులకు ఇప్పటికే తగిన ఆదేశాలు జారీ చేశామ న్నారు. శ్రీ సత్యసాయి బాబా జయంతి సందర్భంగా పుట్టపర్తి మున్సిపాలిటీని సుందరంగా తీర్చిదిద్దడానికి తమ వంతు ప్రయత్నం చేస్తామని, అదే సందర్భంలో పట్టణంలోని వ్యాపారులతో పాటు ప్రజలు పరిశుభ్రతలో వారి సహకారం అందించాలన్నారు.

# నేనొక ధన పిపాసి!

▸▸ మొదటి పేజీ తరువాయి

### బరితెగిస్తున్న ప్రభుత్వ బడిపంతుళ్లు

ప్రభుత్వ బడుల్లో పనిచేసే బడిపంతులు ఇతర కోచింగ్ సెంటర్లలోనూ, యూట్యూబ్లో ఆన్లైన్ క్లాసులను నిర్వహించకూడదని ప్రభుత్వం పక్కా నిబంధనలను విధించింది. ఎన్ని నిబంధనలు ఉన్నా వాటిని పాటించకుంటే జరగబోయే పరిణామాలు తెలిసిన ప్రభుత్వ బడిపంతుళ్లు అక్రమ సంపాదన కోసం కొందరి వద్ద అర్రులు చాచారని తెలుస్తుంది. ఏ నోటిఫికేషన్ వచ్చినా రాబోతున్న యూట్యూబ్ లో వ్యూస్ కోసం వాటి ఆధారంగా యాప్‌ల బిజినెస్ కోసం నిబంధనలకు విరుద్ధంగా వ్యాపార ప్రయోజనాల కోసం రకరకాల విన్యాసాలు చేస్తున్నారు. నిరుద్యోగ అభ్యర్థులను మోసగించే వీరి అబద్ధపు ప్రసంగాలు, నాణ్యతలేని క్లాసులను నమ్ముకుని ఎందరో నట్టేట మునిగిపోతున్నారు.

### ముందస్తు సమాచారంతో నిరుద్యోగ అభ్యర్థులను నిండా మోసం

ఇదే కాదు సుమీ ప్రభుత్వ పరీక్షల నోటిఫికేషన్ వదిలేటప్పటినుండి ఫలితాలు వచ్చేదాకా మాకు మాత్రమే తెలుసు మేమే పేపర్స్ ఇస్తాము మేము చెప్పినట్టే ప్రభుత్వం విని తీరాల్సిందే అనేలా దొంగల్లా కారు కూతలు కుస్తూ కానిస్టేబుల్, డీఎస్సీ నోటిఫికేషన్ రిజల్ట్ విషయంలో అక్కడి విద్యాశాఖ అధికారులతో కోచింగ్ సెంటర్ కుమ్మక్కై ప్రభుత్వం స్టూడెంట్స్ కు స్కోర్ కార్డు మాత్రమే ప్రకటించినపుడు ఈ శ్యామ్ కోచింగ్ సెంటర్ లాంటివారు ఏకంగా అక్కడి విద్యాధికారులతో ఉన్న ఒప్పందాల కారణంగా మొత్తం డేటా, టాప్ మార్క్స్, టాప్ ర్యాంక్స్, స్టేట్ ఫస్ట్, డిస్టిక్ ఫస్ట్ అని సోషల్ మీడియాలో విపరీతమైన ప్రచారం చేయడం చూశాము. అంటే ఏ స్థాయిలో విద్యాధికారులకు వీరితో ఒప్పందం ఉందో తెలిసిపోతుంది. ఆ కోచింగ్ సెంటర్ లో పనిచేసే ప్రభుత్వ ఉపాధ్యాయులు సైతం చట్ట విరుద్ధంగా వ్యాపారాల యాప్ వివరాలు, యూట్యూబ్ ఛానల్, వాట్సాప్ ఛానల్, కోచింగ్ తదితర వివరాలతో బాహ్య ప్రపంచానికి కనబడుతున్న అట్టి ఉపాధ్యాయులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకునేవారు కరువయ్యారు. యూట్యూబ్ పబ్లిసిటీ క్లాసులకు ఒక్కో ప్రభుత్వ టీచర్ గంటకు రూ.20వేలు తీసుకుంటునాత్న పైపైకి మాత్రం ఉచిత క్లాసులు, ప్రమోషనల్ క్లాసులు అంటూనే తేలు కుట్టిన దొంగల్లా వివరించడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఈ శ్యామ్ ఏ స్థాయికి దిగజారారంటే డబ్బుంటే ఎవరినైనా కొనొచ్చు ఎలాంటి గోప్య సమాచారమైన రాబట్టొచ్చు అనే ఆలోచనతో నోటిఫికేషన్ నిర్వహించే అధికారులకు ముందుగానే డబ్బులు చేరవేస్తూ అక్కడి విలువైన సమాచారం అందుకుంటూ ఇదే ప్రశ్న ఇదే జవాబు అన్నట్లుగా వ్యవహరిస్తున్నట్లు తెలిసింది. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వ పెద్దలు, ముఖ్య అధికారులు ప్రజాప్రతినిధులు ఇలాంటి కోచింగ్ సెంటర్లపై దర్యాప్తు నిఘా సంస్థలతో నిశిత పరిశీలన చేయించి వారి ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని పలువురు కోరుతున్నారు.

## రైతులకు యూరియా కొరత రానివ్వం

### ఏవో హెచ్ పెన్నయ్య



**విడపనకల్లు, మేజర్ న్యూస్ :** మండల వ్యాప్తంగా రైతులకు యూరియా కొరత రాకుండా బాధ్యత తీసుకుంటున్నామని, అవసరమైనంత యూరియా, ఎరువులు అందుబాటులో ఉన్నట్లు మండల వ్యవసాయ అధికారి హెచ్ పెన్నయ్య తెలిపారు. బుధవారం మండల వ్యవసాయ అధికారి హావలిగి గ్రామంలోని శ్రీ లక్ష్మి రైతు మిత్ర సంఘం ఎఫ్‌పిఓను కలిసి యూరియా నిల్వల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అందుబాటులో ఉన్న 10 టన్నుల యూరియా నిల్వలను పరిశీలించి, ప్రతి రైతుకు ఒకటి లేదా రెండు బ్యాగులో మాత్రమే ఇవ్వాలని తెలిపారు. ఆధార్, పట్టాదారు పాసు పుస్తకం ఉంటేనే యూరియా ఇవ్వాలని ఎఫ్‌పిఓ నిర్వాహకులు చెన్నారెడ్డికి సూచించారు. అన్ని రైతు సేవ కేంద్రాలకు అవసరమైన యూరియా, కాంప్లెక్స్ ఎరువులు, సుమారు 72 మెట్రిక్ టన్నులు అవసరమని ఏపీ మార్క్ హెడ్ వారికి ఇండెంట్ పంపినట్లు, రెండు మూడు రోజుల్లో యూరియా పంపిణీ చేపడతామని ఏవో తెలిపారు.

## బెలుగుప్ప తండాలో ఘనంగా మారెమ్మ దేవి సిడిమానోత్సవం

### భక్తిశ్రద్ధలతో తిలకించిన భక్తులు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మారెమ్మ పండుగ వేడుకల సందర్భంగా బెలుగుప్ప తాండ గ్రామంలోని మారెమ్మ దేవాలయం వద్ద బుధవారం సాయంత్రం ఘనంగా సిడిమానోత్సవం నిర్వహించారు. మారెమ్మ జాతర అనంతరం మరుసటిరోజు సిడిమానోత్సవాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహిం చడం ఆనవాయితీ. ఈ సంవత్సరం మారెమ్మ గుడివద్ద నిర్వహించిన సిడిమా నోత్సవం సందర్భంగా రెండు రోజుల పాటు నిర్వహించిన పండుగలో భాగం గా మారెమ్మ ఉత్సవ విగ్రహాన్ని గ్రామంలో నుంచి మేళతాళాలతో గుడివద్దకు తీసుకువచ్చి, దేవాలయం చుట్టూ ప్రదక్షిణలు చేసిన అనంతరం పూజారి చంద్ర నాయక్ సిడిమానుకు కట్టి గాలిలో మూడు రౌండ్లు తిప్పుతారు. ఈ సమయంలో భక్తులకు పూలు వేప ఆకులను ప్రజలకు పైనుంచి కిందికి వేయడం జరుగుతుంది. అవి ప్రజలు అందుకుని ప్రసాదంగా భావిస్తారు. ఈ సిడిమానోత్సవాన్ని తాండ గ్రామ ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తిలకించారు.

## మొక్కలను నాటుదాం ..
## మనిషికి మంచి ఆరోగ్యాన్ని పంచుదాం

### అపిలేపల్లి పాఠశాలలో మొక్కలు నాటిన విద్యార్థులు




**కుందుర్పి, మేజర్ న్యూస్ :** చెట్లను నాటి ప్రజలందరికీ మంచి ఆరోగ్యాన్ని పంచుదాం అంటూ ఆపిలేపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులు చెట్లను నాటారు. మండల పరిధిలోని ఆపిలేపల్లి ప్రాథమిక పాఠశాలలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో పాఠశాలలో విద్యార్థులచే బుధవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ నేటి కంప్యూటర్ సమాజంలో ఎక్కడ చూసినా పలుపేర్లతో చెట్లను నరికేస్తున్నారని, మొక్కలు పెంచడం వల్ల ప్రజలు ఆరోగ్యంగా ఉన్న ఉంటారన్నారు. అనంతరం ప్రతి విద్యార్థికి ఒక్కొక్క మొక్కనిచ్చి విద్యార్థుల చేత నాటించి ఆమొక్క పెద్దయ్యేదాకా సంరక్షించే బాధ్యత మీదే అంటూ విద్యార్థులకు ప్రధానమైన బాధ్యతను అప్పగించారు.. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు హనుమంతరాయుడు , ఉపాధ్యాయులు బొమ్మయ్య, నాగేశ్వరి, సురేష్, లోకేష్, రాజా పాల్గొన్నారు.

## కనేకల్ ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయాన్ని సందర్శించిన ప్రాజెక్ట్ డైరెక్టర్

**కనేకల్లు, మేజర్ మేజర్ న్యూస్ :** కనేకలు మండల కేంద్రంలో గల ఐసిడిఎస్ కార్యాలయంలో నిర్వహించిన సెక్టార్ మీటింగ్ కు ప్రాజెక్ట్ డైరెక్టర్ హాజరు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ డైరెక్టర్ మాట్లాడుతూ సప్లిమెంటరీ న్యూట్రిషన్ ప్రోగ్రాం గురించి, టేక్ హోమ్ రేషన్ పంపిణీ, గర్భవతులకు బాలింతలకు, పిల్లలకు అందిస్తున్న సేవల గురించి సమగ్రంగా వివరించారు. అలాగే రికార్డుల నిర్వహణ పద్ధతి, పారదర్శకత లబ్ధిదారులకు సరైన సేవలు అందుతున్నాయా అనే అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అంగన్వాడి వర్కర్స్ కు సూపర్వైజర్లకు తగు సూచనలు తెలియజేశారు. తమ తమ అంగనవాడి సెంటర్ల పరిధిలో యుక్త వయసులో పెళ్లిళ్లు అవుతున్న గర్భిణీలు మగ, ఆడ నిర్ధారణ పరీక్షలు చేసుకుంటున్నారని తెలిసినా సిడిఎస్ కార్యాలయానికి తెలియజేయాలనిసూచించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ నాగమణి, అంగన్వాడి వర్కర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.



## సూపర్ సిక్స్ సూపర్ హిట్ బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే శ్రావణి శ్రీ



శింగనమల,మేజర్ న్యూస్ : ఎన్నికల హామీలు అమలు చేసిన కూటమి ప్రభుత్వం ఇది మంచి ప్రభుత్వం అని ప్రజలు కితాబిచ్చారని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పేర్కొన్నారు. అనంతపురం నగర శివారులో ఈనెల 10వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ,కూటమి పార్టీల నేతలు పాల్గొనే సూపర్ సిక్స్ సూపర్ హిట్ బహిరంగ సభ ఏర్పాట్ల ప్రారంభ సందర్భంగా జరిగిన భూమి పూజ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల ఏంపీలు,ఎమ్మెల్యేలు, కూటమి నాయకులుతో కలిసి ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పాల్గొన్నారు.అనంతరం ఎమ్మెల్యే శ్రావణి శ్రీ మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పాలన సాగుతోందని తెలిపారు. 2024 ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడంతో పాటు మరో ప్రక్క అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నారు. 164 అసెంబ్లీ స్థానాలు గెలవడం ఒక చారిత్రాత్మక సంఘటనని పేర్కొన్నారు. ఈ విజయోత్సవ సభ కూడా చారిత్రాత్మక సభగా నిలిచిపోతుందన్నారు. లక్షల సంఖ్యలో ప్రజలు పాల్గొనున్నారని పేర్కొన్నారు. శింగనమల నియోజకవర్గం నుండి కూడా అధిక సంఖ్యలో కూటమి పార్టీల నాయకులు,కార్యకర్తలతో పాటు ప్రజలు కూడా పాల్గొని జయప్రదం చేయాలని కోరడం జరిగింది.

# లాఠీ పదోన్నతి అధోగతి!!

▸▸ మొదటి పేజీ తరువాయి

పాలకులు మారుతున్నారు కానీ తమ తలరాతలు మాత్రం మారడం లేదని తీవ్ర ఆవేదన, వ్యక్తం చేస్తున్నారు 1995 ,96 బ్యాచ్ ఎస్ఐలు రాష్ట్ర,అధికారుల చుట్టూ రాజకీయ నాయకుల చుట్టూ ఎన్నిసార్లు తిరిగినా ప్రయోజనం చేకూరని దుస్థితి ఈ ఎస్ఐలది. కేవలం ఒక్క ప్రమోషన్ తోనే 30 సంవత్సరాలుగా ఉంటున్న పరిస్థితి, ఎస్సైలు 30 సంవత్సరాలుగా సిఐలుగా మాత్రమే ఉన్నారు, వీరిలో కొంతమంది రిటైర్ అయిపోతారు, 2029 లోపు మొత్తం ఎస్ఐలు సిఐలుగా మాత్రమే రిటైర్ అయిపోతారు. వీరితోపాటు గ్రూప్ వన్ ఆఫీసర్లు కానిస్టేబుళ్లు మిగతా ఉద్యోగులందరూ ఐదు ప్రమోషన్లు పొంది తారాస్థాయికి చేరిన పరిస్థితి, ఆంధ్ర ప్రదేశ్ లో చోటుచేసుకుంది. ఇప్పటికైనా పాలకులు మారాలని 1995, 96 బ్యాచ్ ఎస్ ఐ లకు న్యాయం చేయాలని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. 1995 కు చెందిన ఎస్సై బ్యాచ్ అధికారులకు ఆంధ్రప్రదేశ్ లో తీవ్ర అన్యాయం. ప్రభుత్వాలు ఎన్ని మారినా వీరికి మాత్రం న్యాయం జరగడం లేదు. 1995,లో ఉద్యోగాలు పొందిన కానిస్టేబుళ్లు ఐదు సార్లు, ప్రమోషన్లు పొంది సీఐలుగా మారారు. 1995,లో ఉద్యోగాలు పొందిన గ్రూప్ 1 అధికారులు ఐదు సార్లు,ప్రమోషన్లు పొంది ఐజి,లుగా విధులు నిర్వహిస్తున్నారు. 1995 బ్యాచ్కు చెందిన ఎస్సీలు, ఐదుసార్లు,ప్రమోషన్లు పొంది ,డీజీపీలుగా విధులు నిర్వహిస్తున్నారు. సెప్టెంబర్,1 నుంచి ఆగస్టు 31 వరకు ప్యానెల్ ఇయర్. ప్రతి సంవత్సరం పానెల్ ఇయర్ లో వీరికి ప్రమోషన్లు కేటాయించాలి గత 30 సంవత్సరాలుగా ప్యానల్ ఇయర్లో కూడా వీరికి ప్రమోషన్లు ఇవన్నీ పరిస్థితి వీరి ముందు బ్యాచ్ వారికి2014 లో సూపర్ న్యూమరీ పోస్ట్ లు 100 వరకు లు ఇచ్చారు.ఇపుడు ఆ పరిస్థితి..లేదు.వీరికి డీఎస్పీలుగా ప్రమోషన్లు ఇవ్వాలంటే కొత్త పోస్టులు లేవని ,అధికారులు పాలకులు. సాకు చూపుతూ సంవత్సరాలు దాటవేస్తూ వచ్చారు. ఇప్పుడు సైబర్ క్రైమ్ వుమన్ డిఎస్పీలు ట్రాఫిక్ డిఎస్పి లు స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీలు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. 1995 బ్యాచ్ వారికి ఈ పోస్టులు ఇచ్చిన సుమారుగా 100 మందికి డిఎస్పీలుగా ప్రమోషన్లు ఇవ్వవచ్చు అయినప్పటికీ వీరికి ఇప్పటివరకు అన్యాయం జరుగుతూనే ఉంది, కొన్ని రోజుల క్రితం అనంతపురం పర్యటనకు వచ్చిన లోకేష్ బాబుకు తమ బాధను వ్యక్తం చేశారు ఈసీఐ,లు లోకేష్ బాబు హామీ ఇచ్చారు. రాష్ట్ర డిజిపి మంత్రులు ఒక కమిటీ వేసి పూర్తిస్థాయిలో విచారణ చేసి సీఐలుగా రిటైర్ కాకముందే వీరికి ప్రమోషన్లు ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## క్యాన్సర్ పరీక్షలు చేయించుకోండి
### మెడికల్ ఆఫీసర్ జయకుమారి



కూడేరు మేజర్ న్యూస్ : కూడేరు మండలం కమ్మూరు గ్రామంలో బుధవారం కమ్మూరు సర్పంచ్ చిన్నారెడ్డి ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ జయకుమారి మాట్లాడుతూ.. అసంక్రత వ్యాధుల గురించి క్యాన్సర్ వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.. మారుతున్న ఆహార నియమాల కారణంగా మనసు శరీరంలో క్యాన్సర్ కారకాలు పెరిగి ప్రతి ఒక్కరూ క్యాన్సర్ బారిన పడుతున్నారు కావున ప్రతి ఒక్కరూ క్యాన్సర్ పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ జయకుమారి. కమ్మూరు సర్పంచ్ చిన్న రంగారెడ్డి. ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## పోలేరమ్మ గ్రామ దేవత జాతరకు హాజరైన ఉమామహేశ్వర నాయుడు
### ఎమ్మెల్సీ మంగమ్మ, తిప్పేస్వామి



కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని నారాయణపురం గ్రామంలో జరుగుతున్న పోలేరమ్మ జాతర గత 32సంవత్సరాలు తరువాత జరుగుతున్న సందర్భంగా ఈ అమ్మ వారి జాతర కు వైకాపా నాయకులు ఉమామహేశ్వర నాయుడు, ఎమ్మెల్సీ మంగమ్మ, రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తిప్పేస్వామి, మాజీ ఎంపీపీ కొల్లప్ప, గ్రామపంచాయతీ సర్పంచ్ వెంకటేశులు ఆహ్వానం మేరకు పోలేరమ్మ గ్రామ జాతరకు హాజరై, ఆహ్వానితుల వారి స్వగృహాల వద్ద విందు కార్యక్రమాల్లో పాల్గొన్న నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు మాదినేని ఉమామహేశ్వర నాయుడు, ఎమ్మెల్సీ మంగమ్మ, రాష్ట్ర కార్యదర్శి బోయ తిప్పేస్వామి హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారిని వైకాపా నాయకులు పూలమాల శాలువా లతో సన్మానం చేశారు. ఈ గ్రామంలో కుల మతాలకతీతంగా ఈ పండుగ జరుపుకోవడం చూసి నాయకులు చాలా సంతోషించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ రఘునాథ్ రెడ్డి, ములకనూరు తిమ్మరాయుడు మరియు అన్ని మండలాల కన్వీనర్లు, జడ్పిటిసిలు, ఎంపీపీలు, గ్రామపంచాయతీ సర్పంచులు, ఎంపిటీసీలు, కౌన్సిలర్లు పెద్ద ఎత్తున జాతరకు హాజరయ్యారు.

## పెన్నహోబిలం ఇన్చార్జి ఈవోగా... జిల్లా సహాయ కమిషనర్ సిఎన్ తిరుమల రెడ్డి



ఉరవకొండ, మేజర్ న్యూస్ : జిల్లాలో ప్రసిద్ధ పెన్నహోబిలం శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయం ఇంచార్జ్ కార్యనిర్వహణ అధికారిగా జిల్లా దేవదాయ శాఖ సహాయ కమిషనర్ సి ఎన్ తిరుమలరెడ్డి నియమితులయ్యారు. బుధవారం ఆయన దేవాలయ కార్య నిర్వహణ అధికారిగా బాధ్యతలు చేసుకున్నారు. ఇంతకుముందు ఈవో సాకే రమేష్ బాబు దీర్ఘకాలిక సెలవు వెళ్లిన విషయం విధితమే. ఆలయ సిబ్బంది, అర్చకులు కొత్తగా బాధ్యతలు స్వీకరించిన సహాయ కమిషనర్ తిరుమల రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఆలయ దైనందిన కార్యక్రమాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. అంతకు ముందు సహాయ కమిషనర్ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకోగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు జరిపి ఆయనకు స్వామి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు మయూరం బాలాజీ చార్యులు, రామకృష్ణ, ఆలయ సిబ్బంది మారుతి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మోడ్రన్ కాలేజ్ విద్యార్థులకు బ్యాగుల పంపిణీ




కనేకల్లు, మేజర్ న్యూస్ : కనేకల్ మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ మరియు కాలేజ్ నందు విద్యార్థులకు బుధవారం ఎంఈఓ లక్ష్మన్న ఆధ్వర్యంలో బ్యాగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ లక్ష్మన్న మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ మోడల్ స్కూల్ నందు ఇటీవల పొగాకు నివారణ మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలు ప్రజలకు యువతకు వివరించారు. విద్యార్థుల సామాజిక సేవను గుర్తించి జిల్లా కలెక్టర్ విద్యార్థులకు బ్యాగులు పంపగా బ్యాంకులను బుధవారం పంపిణీ చేశామని ఎంఈఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రిన్సిపల్ దామోదర్ రెడ్డి, దత్త రాజేష్, ఎమ్మార్సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధే టిడిపి లక్ష్యం
### ఆత్మకూరు మండల టిడిపి ఇంచార్జ్ ధర్మవరపు బాలాజీ



ఆత్మకూరు, మేజర్ న్యూస్ : రాప్తాడు నియోజకవర్గం ఆత్మకూరు మండలం తలుపూరు వడ్డిపల్లి గ్రామాలకు మెరుగైన విద్యుత్ సరఫరా కోసం గ్రామాలకు త్రీఫేస్ విద్యుత్ సరఫరా కోసం నూతన విద్యుత్ లైన్ ఏర్పాటు చేయడం కోసం బుధవారం రోజున భూమి పూజ కార్యక్రమానికి మండల ఇంచార్జ్ ధర్మవరపు బాలాజీ మండల కన్వీనర్ గంతి శ్రీనివాసులు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరై ఈ భూమి పూజా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా మండల ఇన్చార్జి బాలాజీ, మండల కన్వీనర్ గంతి శ్రీనివాసులు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఎటువంటి అభివృద్ధికి నోచుకోని గ్రామాలకు శాసన సభ్యురాలు పరిటాల సునీతమ్మ ఆధ్వర్యంలో ప్రతి పల్లెలోన అభివృద్ధి పనులు పరుగులు పెడుతున్నాయి. అభివృద్ధి అంటే పరిటాల, పరిటాల కుటుంబం ఉంటేనే అభివృద్ధి అనే విధంగా నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని వృత్తులలో గ్రామాలలోనూ ప్రజలు ఈరోజు అభివృద్ధిని చూడడం జరుగుతున్నాయని పేర్కొన్నారు. తోపుదుర్తి గ్రామానికి తారు రోడ్డుకు గాని విద్యుత్ స్టేషన్ కానీ ఇతర మౌలిక సదుపాయాలు గాని పరిటాల సునీతమ్మ ఆధ్వర్యంలోఈరోజు చేయడం జరుగుతున్నది. కావున ప్రతి గ్రామం నందు అనేకమైన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని తలచిన పరిటాల సునీతమ్మకి ప్రతి గ్రామస్తులు సహకరించి అభివృద్ధి పనులకు ఆటంకం కలగకుండా అందరూ ముందుకు వచ్చి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ బోయ గంతి శ్రీనివాసులు, సొసైటీ చైర్మన్ కృష్ణమోహన్ చౌదరి, మాజీ ఆత్మ చైర్మన్ వడ్డే నాగేంద్ర, సీనియర్ నాయకులు శ్రీనివాస రెడ్డి, తలుపూరు గ్రామ కమిటీ అధ్యక్షుడు మల్లారెడ్డి, వడ్డీపల్లి ఎస్సీ సెల్ నాయకులు సర్దానప్ప, మదిగుబ్బ గ్రామ కమిటీ అధ్యక్షుడు నరసింహులు, తలుపూరు రామంజి, డీలర్ నరేష్ పాల్గొన్నారు.

## ప్రిన్సిపల్ సాకే జయరామ్ విద్యా బోధనలు, రచనలు చిరస్మరణీయం



కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : బుధవారం జయరాం రెండవ వర్ధంతిని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగింది. ఈ కార్యక్రమం వైస్ ప్రిన్సిపల్ జనార్ధన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర ఉత్తమ సామాజిక సేవా అవార్డు గ్రహీత చల్లా కిషోర్ చౌదరి, ప్రముఖ డాక్టర్ దేశం శ్రీనివాస్ రెడ్డి, నారా లోకేష్ అభిమాన సంఘ జాతీయ అధ్యక్షులు ఆనంద్ రెడ్డి లెక్చరర్ జయలక్ష్మిలు పాల్గొని ప్రసంగిస్తు దివంగత కామర్స్ లెక్చరర్ గా, ధర్మవరం, గుత్తి, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ గా సేవలు, విద్యా బోధనలు చేసిన జయరామ్ సమావేశానికి జిల్లా వినియోగదారుల సంఘ అధ్యక్షులు చల్లా రాజశేఖర్ చౌదరి, ముఖ్య అతిథులుగా సిపిఐ తాలూకా కార్యదర్శి గోపాల్, మాజీ సర్పంచ్ కరణం, మల్లికార్జున బాబు, జర్నలిస్ట్ లింగప్రసాద్, ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయులు కిరణ్ చౌదరి, హిందీ నరసప్ప కూతుర్లు టీచర్స్ సుమిత్ర, సావిత్రి, ప్రసన్న లక్ష్మి, బిఎస్ఎన్ఎల్ నారాయణ, జయరాం కొడుకు ఇంజినీర్ ప్రదీప్, రోజ్లీ, రాజేష్ మహిళా సంఘ అధ్యక్షురాలు సెలిన చౌదరి లు పాల్గొని ఘనంగా వర్ధంతి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంచి పెట్టరని జయరాం సేవలు కొనియాడారు.

## శ్లోక డెంటల్ ఆసుపత్రి ప్రారంభించిన ఎమ్మెల్యే సురేంద్రబాబు



కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ : శ్లోక దంత వైద్య హాస్పిటల్ ను బుధవారం ఎమ్మెల్యే సురేంద్రబాబు ప్రారంభించారు. పట్టణ పరిధిలోని నూతన డెంటల్ ఆసుపత్రిని ప్రారంభించడానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ ప్రతి మనిషి దంతాలు శుభ్రంతో అనేక వ్యాధులను దూరం చేస్తూ ఆరోగ్యంగా జీవించాలని ప్రజలకు ఎమ్మెల్యే సూచించారు. దంతాల సమస్యలను నిర్లక్ష్యం చేస్తే అనేక జబ్బులకు కారణమవుతామన్నారు. పట్టణ ప్రజలకు సేవలు అందించడానికి డెంటిస్ట్ స్పెషలిస్ట్ సదాన శ్లోక డెంటల్ హాస్పిటల్ ప్రారంభించడంతో ప్రజలకు అనేక మందికి దంతాల సమస్యలను పరిష్కరించడానికి శ్లోక దంతాల ఆసుపత్రిని దంతాల వైద్యురాలు సదాన ప్రారంభించారని ఎమ్మెల్యే సురేంద్రబాబు అన్నారు. కొంతమంది డాక్టర్లు జిల్లా స్థాయిలో ఆసుపత్రిని ప్రారంభించాలను కుంటారు. అయితే గత ఎనిమిది సంవత్సరాల నుండి అనుభవ ఉన్న దంత వైద్యురాలు కళ్యాణ్ దుర్గం పట్టణంలో దంతాల క్లినిక్ ప్రారంభించడం ఆమెకు నా తరపున అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని ఎమ్మెల్యే సురేంద్రబాబు హామీ ఇచ్చారు . ఈ కార్యక్రమంలో గొల్ల వెంకటేశులు, కొల్లాపూరప్ప, మల్లెపల్లి నారాయణ, డిష్ మురళి, తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.



## జనసేనలోకి సాఫ్ట్వేర్ ఉద్యోగి సాయి కృష్ణ యాదవ్ చేరిక...

**పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్**

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** జనసేన అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలకు ఆకర్షితులై అనంతపురం నాలుగో డివిజన్ కు చెందిన సాఫ్ట్వేర్ ఉద్యోగి సాయి కృష్ణ యాదవ్ తన మిత్రబృందంతో కలిసి జనసేన పార్టీలోకి చేరారు. రాంనగర్ లోని స్థానిక కార్యాలయంలో జనసేన నగర అధ్యక్షులు బాబురావు ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు, అహుడ చైర్మన్ టిసి వరుణ్ సమక్షంలో పార్టీలోకి చేరారు. సాయి కృష్ణ యాదవ్ తో పాటు ఆయన మిత్ర బృందానికి టీసీ వరుణ్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో కష్టపడి పనిచేసే ప్రతి ఒక్కరికి సముచిత స్థానం ఉంటుందని, క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని సూచించారు. అనంతపురం నాలుగో డివిజన్ కు చెందిన సాయి కృష్ణ యాదవ్ మాట్లాడుతూ.. పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలకు ఆకర్షితులై రాజకీయాల్లోకి వచ్చినట్లు తెలిపారు. ఆయన భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని సాయి కృష్ణ యాదవ్ అన్నారు. కార్యక్రమంలో జనసేన నగర ప్రధాన కార్యదర్శి ఇమామ్ హుస్సేన్, సాయి కృష్ణ యాదవ్ మిత్రులు బుర్ర వరుణ్, పసుపులేటి సాయి సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ కార్యాలయంలో ఓటు నమోదుపై అవగాహన సదస్సు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి మరియు 149 ఉరవకొండ నియోజవర్గం ఓటర్ నమోదు అధికారి వారి ఆదేశాలు మేరకు మండలంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయం నందు ఓటర్ నమోదు కార్యక్రమంపై తహసిల్దార్ అనిల్ కుమార్ సూపర్వైజర్లకు బూత్ స్థాయి అధికారులకు బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా సూపర్వైజర్లకు మరియు బూత్ స్థాయి అధికారులకు ఫారం 6,7,8, క్లెయిమ్స్ పై తహసిల్దార్ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అనిల్ కుమార్, డిప్యూటీ తహసిల్దార్ గురుబ్రహ్మ, ఆర్ఐ నగేష్, బూత్ స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు చీడపీడల నివారణ పై అవగాహన

**కరకముక్కల, హావలిగి గ్రామాల్లో పొలం పిలుస్తోంది**




**విడపనకల్, మేజర్ న్యూస్ :** వేరుశెనగ, కంది, వరి పంటల్లో రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయ అధికారి హెచ్. పెన్నయ్య తెలిపారు. బుధవారం మండలంలోని కరకముక్కల, హావలిగి గ్రామాల్లో ఏవో హెచ్ పెన్నయ్య ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. కంది, వేరుశనగ, వరి, మిరప పంటల్లో చీడపీడల నివారణకు ఎరువుల వినియోగంపై అవగాహన కల్పించారు. క్షేత్రస్థాయిలో పంట పొలాలను పరిశీలించి పంటలు ఆరోగ్యంగా ఉన్నట్లు, ప్రస్తుతం చీడపీడల సమస్య లేదని గుర్తించారు. అన్నదాత సుఖీభవ సొమ్ములు జమ కాని రైతులు సంబంధిత బ్యాంకులకు వెళ్లి తమ అంకౌంటుకు ఆధార్ అనుసంధానం చేయించుకోవాలని గుర్తు చేశారు. మండలంలో ఎన్ పి సి ఐ సమస్యతో 195 మంది రైతులకు అర్హత కలిగిన పథకానికి నోచుకోలేదని తెలిపారు. వారి వివరాలను రైతు సేవా కేంద్రాల్లో ప్రదర్శించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ కైలాస్ నాథ్, ఉద్యాన సహాయకులు చిక్కన్న, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**డి.యం.హెచ్.ఓ డా.ఈ బీ దేవి**



**అనంతపురం, మేజర్ న్యూస్ :** వర్షాకాలం కారణంగా , వాతావరణ మార్పులతో సీజనల్ వ్యాధులు పెరుగుతున్నాయనీ, ముఖ్యంగా వైరల్ ఫీవర్స్ తో పాటు అక్కడ అక్కడ డెంగ్యూ వంటి వ్యాధుల వస్తున్నాయనీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పరిసరాల పరిశుభ్రత పాటించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. ఈ బి దేవి తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది ని అప్రమత్తం చేయడము జరుగుతోందని, గ్రామంలో ఫీవర్ సర్వే నిర్వహించి జ్వరం ఉన్నవారికి మలేరియా కొరకు రక్త పూతలు సేకరించడం జరుగుతున్న దని తెలిపారు . డెంగ్యూ కిట్ ద్వారా అనుమానిత డెంగ్యూ లక్షణాలు ఉన్నవారికి సీరం ను సేకరించి మైక్రోబయాలజీ పరీక్షలు అనంత పురము, గుంతకల్లు, తాడిపత్రి లో పరీక్షలు చేయించాలని, ఎలిశా పరీక్ష ద్వారా మాత్రమే డెంగ్యూ నిర్ధారించబడుతుందని సూచించారు. ఒక్కసారిగా ఎక్కువ జ్వరం రావడం తీవ్రమైన తలనొప్పి, కళ్ల వెనకాల నొప్పి, కండరాలు, కీళ్ల నొప్పులు ,శరీరమంతా దద్దుర్లు రావడం,వాంతులు, వికారం,, అలసట, బలహీనత డెంగ్యూ లక్షణాలని , ఈ లక్షణాలు కనిపించిన వెంటనే ఎటువంటి అశ్రద్ధ చేయకుండా సమీప ప్రభుత్వ ఆసుపత్రి లో చూపించు కోవాలని తెలిపారు. జ్వరం కేసులు నమోదు అయిన గ్రామాల్లో హెల్త్ క్యాంప్ లు నిర్వహిం చాలని సిబ్బందిని ఆదేశించడం జరుగు తున్నదని తెలిపారు. గ్రామ స్థాయిలో పంచాయతీ సిబ్బంది వారి సమన్వయం తో పారిశుధ్య పనులు నిర్వహించడం జరుగుతూ ఉన్నదని తెలిపారు. ఇంటిల్లిపాదీ నీరు నిల్వ ఉండనీయకుం డా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకో వాలి. ప్రతి శుక్రవారం డ్రై డే పాటించి, కుండలు, ట్యాంకులు, చుట్టుపక్కల వర్షపు నీరు నిల్వ కాకుండా చర్యలు చేపట్టాలన్నారు. దోమలు కుట్టకుండా దోమతెరలు వాడాలన్నారు. వేడి చేసి కాచి చల్లార్చిన నీటినీ తీసుకోవాలని సూచించారు. ఈ సీజన్లో చిన్నారులు, వృద్ధులు, గర్భిణీలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలనీ తెలిపారు.జ్వరం, దగ్గు, వాంతులు, విరేచనాలు వంటి లక్షణాలు కనబడిన వెంటనే సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలన్నారు. ప్రజల సహకారంతోనే సీజనల్ వ్యాధులను అరికట్టవచ్చునని. అందరూ అప్రమత్తంగా ఉండి, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు.

## దేవాలయాల ప్రతిష్ట పెంపులో అర్చకులది ప్రధాన పాత్ర

**అర్చక, పురోహిత విభాగ సమావేశంలో ప్రముఖ్ శివశంకర్**




**రాయదుర్గం, మేజర్ న్యూస్:** హిందూ దేశంలో హిందూ సంస్కృతి, సాంప్రదాయాలను, దేవాలయాల ప్రతిష్టను పెంచడంలో అర్చకుల పాత్ర ఎంతో ప్రధానమైనదని, హిందువులను చైతన్యపరిచే కార్యక్రమాన్ని అర్చకులు నిరంతరం చేస్తున్నారని ఆర్చక, పురోహిత ప్రముఖ్ శివశంకర్ అన్నారు. పట్టణంలోని శ్రీ ప్రసన్న వేంకటరమణ స్వామి దేవాలయంలో విశ్వహిందూ పరిషత్ రాయదుర్గం శాఖ అధ్యక్షులు మద్దిలేటి సత్యనారాయణ అధ్యక్షతన బుధవారం నిర్వహించిన ప్రఖండ స్థాయి విశ్వహిందూ పరిషత్ అర్చక పురోహిత విభాగపు సమావేశానికి ఆయన తో పాటు విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు దేవరెడ్డిపల్లి రాజేష్, రమణబాబు, జిల్లా గోరక్షక దళ్ ప్రముఖ్ సోమశేఖర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్చకులు, పురోహితుల వల్ల దేశంలో మతమార్పిడులు చాలా వరకు ఆగాయని తెలిపారు. దేశంలో ప్రస్తుతం ఏర్పడిన పరిస్థితుల పట్ల అర్చకులు, పురోహితులు మరింత జాగరూకులై హిందూ ప్రజలను చైతన్యపరిచే కార్యక్రమాలు నిర్వహించాల్సిన బాధ్యత ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సంఘటన కార్యదర్శి మిట్టే రామన్న, సహాయ కార్యదర్శి ఘటకారి సాయిప్రసాద్, సత్సంగ్ ప్రముఖ్ వన్నల్లి మహేష్, సహాసంగ్ ప్రముఖ్ దొడగట్ట తిప్పేస్వామి, ప్రచార ప్రముఖ్ పెనుగొండ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## పోలేరమ్మ జాతరలో పాల్గొన్న ధర్మతేజ

**32సంవత్సరాల తర్వాత నారాయణపురంలో పోలేరమ్మ జాతర**



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** 32సంవత్సరాల తర్వాత నారాయణ పురం గ్రామంలో పోలేరమ్మ జాతరను ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. నారాయణపురం ప్రజల ఆహ్వానం మేరకు టిడిపి నాయకులు ధర్మతేజ, పోలేరమ్మ జాతరలో పాల్గొని, దేవి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామ ప్రజలు ధర్మతేజకు ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నాయకులు ధర్మతేజ మాట్లాడుతూ 32సంవత్సరాల తర్వాత నారాయణపురం గ్రామంలో పోలేరమ్మ జాతర పార్టీలకు అతీతంగా ప్రజలు నిర్వహించడం సంతోషకరమన్నారు. నారాయణపురం గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్న నా దృష్టికి తీసుకురావాలని ప్రజలను కోరారు. నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని నాయకులతో కలిసి దేవి మాతకు టిడిపి నాయకులు ధర్మతేజ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి డైరెక్టర్ వై పి రమేష్, బ్రహ్మసముద్రం సర్పంచ్ శ్రీరామ్, కుందుర్పి మాజీ కన్వీనర్ రామాంజినేయులు, తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య ఉపకేంద్రం వద్ద అపరిశుభ్రత తొలగింపు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండలంలోని పెద్ద కౌకుంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆరోగ్య ఉపకేంద్రం చుట్టూ ఉన్న అపరిశుభ్రతను తొలగించినట్లు స్థానిక తెదేపా నాయకులు వై కుమారస్వామి, డీలర్ వై చెన్నకేశవ, వై భార్గవ రాముడు, మేకల సిద్ధప్ప తెలిపారు. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, ఆయన సోదరులు తెదేపా సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు ఆదేశాల మేరకు బుధవారం పరిశుభ్రతకు చర్యలు చేపట్టినట్లు స్థానిక నాయకులు తెలిపారు. ఇందులో భాగంగా ఆరోగ్య ఉప కేంద్రం చుట్టూ ఉన్న కంప చెట్లతో పాటు పిచ్చి మొక్కలు, అక్కడున్న అపరిశుభ్రతను పూర్తిగా తొలగించినట్లు తెలిపారు. గ్రామంలో పారిశుధ్యం మెరుగుకు అధికారులతో కలిసి తమ వంతు బాధ్యత నిర్వర్తిస్తామని తెదేపా నాయకులు తెలిపారు.



## మరణించిన, పదవి విరమణ పొందిన అఫ్కాస్ పారిశుద్ధ్య కార్మికుల కుటుంబ సభ్యులకు పని కల్పించాలి

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** మరణించిన, పదవి విరమణ పొందిన అఫ్కాస్ పారిశుద్ధ్య కార్మికుల కుటుంబ సభ్యులకు పనికల్పిచాలని మున్సిపల్ పారిశుద్ధ కార్మిక సంఘాలు ఏఐటియుసి, సిఐటియు నాయకులు మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుంతకల్లు పట్టణంలో మున్సిపల్ పారిశుద్ధ పనులు చేయుట కొరకు 30సంవత్సరాల నుండి కాంట్రాక్ట్ ద్వారా కార్మికులను వీధిలోకి తీసుకోవడం జరిగింది. వారికి నెలసరి జీతం రూ.600లు ఇవ్వడం ఉండేది, ఆనాటి నుంచి ఈనాటి వరకు మున్సిపాలిటీ కార్మికులు పట్టణ ప్రజల మలమూత్రాలు శుభ్రపరుస్తూ, పట్టణ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతూ వస్తున్నారు. కాలక్రమేణా ఆప్కాస్ విధానం రావడంతో జరిగింది. 2022లో ఆరు మంది ఆప్కాస్ పారిశుద్ధ కార్మికులు పదవి విరమణ పొందారు. అప్పటి కమిషనర్ మల్లికార్జున వారి వారసులను విధుల్లోకి తీసుకోవడం జరిగింది. గుత్తి, తాడిపత్రి, అనంతపురం, ధర్మవరం, ఆదోని మున్సిపాలిటీలలో వారి వారసులను విధులలోకి తీసుకున్నారు. ప్రత్యేకంగా హిందూపూర్ మున్సిపాలిటీలో 11 మంది పారిశుద్ధ కార్మికుల వారసులని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది. గుంతకల్లో కూడా గతంలో 6మంది మున్సిపల్ పారిశుద్ధ కార్మికుల వారసులను విధుల్లోకి తీసుకున్నారు. ఇన్ని చోట్ల వారసులను విధుల్లోకి తీసుకుంటుంటే మీరు మాత్రం అనేక సాకులు చెప్తున్నారు. అందులకు సంఘాలు ఉద్యమాల బాట పట్టడానికి శ్రీకారం చుట్టారు. ఒక పక్కన పట్టణం విస్తరింపబడినది ఈ కారణాలు చేత ఉన్నవారికి పని భారం పెరుగుతుంది కాబట్టి పట్టణ విస్తీర్ణ, పదవీ విరమణ దృష్టిలో ఉంచుకొని కార్మిక సంఖ్యను పెంచాలని కోరుతున్నామన్నారు. ఈ సమస్యలు పరిష్కరించకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేయడం జరుగుతుందని తెలుపుతున్నామన్నారు.

## పాంచజన్య పాఠశాలలో ఓనం వేడుకలు



హిందూపురం అర్బన్ మేజర్ న్యూస్ : శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం పట్టణంలోని పాంచజన్య పాఠశాలలో ఓనం పండుగ సందర్భంగా ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలను కేరళతో పాటు దేశవ్యాప్తంగా మలయాళీలు ఎంతో ఉత్సాహంగా, సంప్రదాయ బద్ధంగా జరుపుకొంటారు. ఓనం వేడుకలు విద్యాసంస్థలు, నివాసాల్లో, సంఘసంస్థల్లో ఘనంగా కార్యక్రమాలు జరిగాయి. రంగురంగుల పువ్వులతో రంగవల్లులు, వేషధారణలు, కేరళ సాంప్రదాయ నృత్యాలు కథకళి, కైకొట్టికళి నిర్వహించబడ్డాయి. ఆటలు, జానపద కళా కార్యక్రమాలు ఆకర్షణగా నిలిచాయి. ఉపాధ్యాయులు కసావు చీరలు, పురుషులు ముండు ధరించి సంబరాల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గాయత్రి, ఏఓ భాస్కర్ , సూపరిండెంట్ విజయేంద్ర, శశికళ, సతీష్‌కుమార్, షేక్ అబ్దుల్ రజాక్, ఉపాధ్యాయులు కేరళ సాంప్రదాయ దుస్తులలో పాల్గొన్నారు.

## ఆగని ఆర్టీసీ బస్సు..!

### – విద్యార్థులకు శాపంగా బస్సు ప్రయాణం



పరిగి మేజర్ న్యూస్: విద్యార్థులు కాలేజీకి వెళ్లే సమయంలో ఏపీఎస్ఆర్టీసీలు 8గంటల సమయంలో ధనాపురం బస్ స్టాప్ దగ్గర నిలువకుండా అలాగే వెళ్ళిపోతున్నాయి. కళాశాలకు చేరుకోవడానికి 11గంటలవరకు సమయం పడుతుంది. ఈ ప్రాంతంలో ధనాపురం, బీరేపల్లి , ముద్దిరెడ్డిపల్లి నరసాపురం కొత్తపల్లి ఐదు గ్రామాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు ఇక్కడికి చేరుకొని కళాశాలకు వెళ్లేందుకు ఆర్టీసీ బస్ పాస్ తీసుకొని కళాశాలకు వెళ్లడం జరుగుతుంది ఆర్టీసీ డ్రైవర్ల నిర్లక్ష్యంతో విద్యార్థులు కళాశాలకు లేటుగా వెళ్లడం జరుగుతుంది. క్లాసులు మొదలై మొదటి పిరియడ్ మధ్యలో వెళ్లాల్సి వస్తుందన్నారు. ఉన్నతాధికారులు స్పందించి నిర్లక్ష్యపు డ్రైవర్లపై చర్యలు తీసుకోవాలనీ విద్యార్థులు తెలిపారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు పాటించండి..



శింగనమల,మేజర్ న్యూస్ : మండలంలోని జాలాకాలువ, సలకంచెరువు, నాయనవారిపల్లి గ్రామాలలో సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న విష జ్వరాలపై ప్రజలకు అవగాహన కల్పించినట్లు తరిమెల వైద్య అధికారి డాక్టర్ శంకర్ నాయక్ తెలియజేశారు. గ్రామాలలో వైద్య చికిత్స అందివ్వడంతో పాటు ఇంటింటి సర్వే నిర్వహించినట్లు తెలియజేశారు. డెంగ్యూ, మలేరియా విష జ్వరాలపై ప్రజలు అవగాహన కల్గి వుండాలని తెలియజేశారు. దోమలు పెరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకుడు చంద్రశేఖర రెడ్డి, ఎంపీహెచ్ఓలు భారతి, విజయ్ కుమార్, రమణయ్య, ఆంజనేయులు,ఎంఎల్ హెచ్ పిలు హరిత, కౌసర్ బేగం,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులకు యూరియా కొరత లేదు : ఏఓ




శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండల వ్యాప్తంగా వున్న రైతన్నలు యూరియా కోసం రైతులు ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మండల వ్యవసాయ అధికారి అన్వేష్ కుమార్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో యూరియా కొరత లేదని మరింత యూరియా ఏరువులు శింగనమల మండలానికి కేటాయించడం జరిగిందని తెలిపారు. ఇదివరకే 96 మెట్రిక్ టన్నులు యూరియా కోసం ప్రతిపాదనలు పంపడం జరిగిందని అందులో భాగంగా కల్లుమడి,తరిమెల గ్రామాలలో పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.

## కేసాపురం సింగల్ విండో ప్రెసిడెంట్‌గా గుత్తి బాబయ్య ప్రమాణ స్వీకారం

బుక్కపట్నం మేజర్ న్యూస్ : పుట్టపర్తి నియోజకవర్గం కొత్తచెరువు మండలం కేసాపురం ఏ డి సి సి బ్యాంకు – సింగల్ విండో చైర్మన్ గా పదవి స్వీకారం చేసిన జనసేన నాయకులు గుత్తి బాబయ్య పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మరియు జనసేన నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా పదవి ప్రమాణ స్వీకారోత్సవం చేశారు నాయకులు మాట్లాడుతూ కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు వస్తుందని ప్రతి ఒక్కరూ పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి ఒక్కరిని జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సమితి స్థానం కల్పిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పుట్టపర్తి శాసన సభ్యురాలు పల్లె సింధూర రెడ్డి , పుట్టపర్తి జనసేన పార్టీ సమన్వయకర్త పత్తి చంద్రశేఖర్ ,వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ పూల శివప్రసాద్, టీడీపీ నాయకులు సామికోటి ఆదినారాయణ , టిడిపి మండల అధ్యక్షులు రామకృష్ణ, టౌన్ అధ్యక్షులు కలిపి శ్రీనివాసులు, జనసేన మండల అధ్యక్షులు తలారి పెద్దన్న, అల్లాడి జయరాం, టీడీపీ నాయకులు కాంట్రాక్టర్ లక్ష్మీనారాయణ మరియు జనసేన, టిడిపి, బిజెపి కూటమి నాయకుల సమక్షంలో పదవి స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టడం జరిగింది.



# వైసీపీ హయాంలో కూల్చివేతలు తప్ప అభివృద్ధి లేదు

### కేశాపురం ప్రాథమిక సహకార సొసైటీ పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వెల్లడి

**కొత్త చెరువు, మేజర్ న్యూస్:** వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో కూల్చివేతల తప్ప ఎలాంటి అభివృద్ధి జరగలేదని, అదే విధంగా నరేంద్ర మోడీ చంద్రబాబు పవన్ కళ్యాణ్ సమిష్టి నాయకత్వంతోనే ఆంధ్ర ప్రదేశ్‌లో వైసిపి 11 సీట్లకు మాత్రమే పరిమితమైందని పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. కొత్తచెరువు మండలం కేశాపురం ప్రాథమిక సహకార సొసైటీ పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంగా మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో ఆంధ్ర ప్రదేశ్ లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం సుపరిపాలన సాగిస్తోందని తెలిపారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో 2000 ఉన్న పెన్షన్ను 3000 రూపాయలు పెంచడానికి సుమారు 5ఏళ్ల కాలం తీసుకున్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారంలోకి రాగానే 3000 ఉన్న పెన్షన్ను ఒకేసారి 4వేలకు పెంచారని గుర్తు చేశారు. తల్లికి వందనం పథకం ద్వారా ప్రతి ఇంటిలో చదువుకునే ప్రతి ఒక్కరికి ఏటా 13 వేల చొప్పున రాష్ట్రవ్యాప్తంగా మొత్తం రూ 8700 కోట్ల రూపాయలు ఆయా విద్యార్థుల తల్లి ఖాతాలో జమ చేసినట్లు తెలిపారు.

అనంతరం కేశాపురం ప్రాథమిక సహకార సొసైటీ అధ్యక్షులుగా ఎన్నికైన గుత్తి బాబయ్య ను , పాలక వర్గ సభ్యులు కేశప్ప , రామకృష్ణ చేత బ్యాంక్ సీఈఓ ప్రతాప్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. నూతనంగా ఎన్నికైన పాలకవర్గ సభ్యులను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందిస్తూ వారికి శాలువాతో సన్మానించి సత్కరించారు. అనంతరం ఇటీవల విద్యుత్ ప్రమాదంలో మృతిచెందిన సత్యనారాయణ కు కేశపురం సహకార సొసైటీ బ్యాంకు ద్వారా మృతుడు సతీమణి ప్రతిభకు రూ. 2 లక్షల ఆర్థిక ప్రమాద బీమాను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా బ్యాంకు సీఈవో ప్రతాపరెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి నియోజకవర్గ జనసేన ఇన్చార్జ్, రాష్ట్ర సాగునీటి సంఘం కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్ ,కొత్తచెరువు మార్కెట్ యార్డ్ చైర్మన్ పూల శివప్రసాద్ , కొత్తచెరువు టిడిపి మండల కన్వీనర్లు రామకృష్ణ , వలిపి శ్రీనివాసులు , టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, టిడిపి నాయకులు కాంట్రాక్టర్ లక్ష్మీనారాయణ , సింగల్ విండో అధ్యక్షులు హరిప్రసాద్ ,చెన్న కృష్ణ , గోపాల్ రెడ్డి , శంకరప్ప, ముమ్మినేని వెంకటరాముడు, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి ముద్దుపాటి లక్ష్మీనారాయణ, సాగునీటి సంఘం అధ్యక్షులు సంజీవ రాయుడు, అశ్వర్థప్ప ,నవీన్ కుమార్, బిజెపి నాయకులు ధర్మతేజ జనసేన మండల కన్వీనర్ జయరాం ,శ్రీనివాసులు, టిడిపి నాయకులు చింతా దామోదర్, పూల గోవర్ధన్ తలారి పెద్దన్న , కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## కుంచిటి ఒక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ ప్రమాణ స్వీకారోత్సవం

**అమరాపురం మేజర్ న్యూస్:** రాష్ట్ర కుంచెటిగా ఒక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ గా మడకశిర నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు లక్ష్మీనారాయణ ప్రమాణ స్వీకారం ఉత్సవంలో అమరాపురం మండలం తెలుగుదేశం పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. ఆయనకు మండల తరపున ప్రత్యేక అభినందనలు తెలియజేసినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న శాసనసభ్యులు ఎమ్మెస్ రాజ, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పాల్గొన్నారు. కార్యక్రమం విజయవాడ రాష్ట్ర కుంచిటిగ ఒక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ గా విజయవాడ బీసీ భవనం నందు ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ మాట్లాడుతూ పార్టీలో కష్టపడి పనిచేసే ప్రతి ఒక్క నాయకులను కార్యకర్తలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు యువ నాయకులు లోకేష్ బాబు గుర్తించి పదవులు కేటాయిస్తారని పదవులు తీసుకొన్న వారు. బాధ్యతగా పనిచేయాలని సూచించారు. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు యువ నాయకులు నారా లోకేష్ బాబు, స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు కు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామికి ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియ చేసినట్లు నాయకులు తెలిపారు. వారు నన్ను గుర్తించి ఈ అవకాశం కల్పించినందుకు బాధ్యతగా నా కర్తవ్యాన్ని నెరవేరుస్తానని పార్టీకి కార్యకర్తలకు నాయకులకు మరింత చేరువై పనిచేస్తానని చైర్మన్ లక్ష్మీనారాయణ తెలియజేసినట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, మండల కన్వీనర్లు సింగల్ విండో అధ్యక్షులు, క్లస్టర్ ఇన్చార్జులు, కూటమి నాయకులు మండల కన్వీనర్ కృష్ణమూర్తి, సింగల్ విండో అధ్యక్షుడు గణేష్, కో కన్వీనర్ నవీన్ కుమార్, గురుమూర్తి, రమేష్, రామచంద్రప్ప, కృష్ణమూర్తి, హనుమంతరాయ, ఎంపీటీసీ ఓంకార స్వామి, మాజీ ఎంపీటీసీ శివకుమార్ మా లింగప్ప , కుంచిటిగ ఒక్కలిగ నాయకులు పాల్గొన్నారు.



## గ్రామపంచాయతీలను పరిశుభ్రంగా తీర్చిదిద్దాలి

### – డిఎల్డిఓ శివలీల, ఎంపీడీవో దివాకర్



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : గ్రామపంచాయతీలలో ప్రతిరోజు క్రమం తప్పకుండా చెత్త సేకరణ చేపట్టి.... పరిశుభ్రంగా ఉంచాలని డిఎల్డిఓ శివలీల, ఎంపీడీవో పి. దివాకర్ సూచించారు. బుధవారం అనంతపురం రూరల్ మండలం కక్కలపల్లి గ్రామపంచాయతీలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులు, చెత్త సేకరణను డిఎల్డిఓ, ఎంపీడీవోలు పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీలోని వీధులను, పారిశుద్ధ్య కార్మికుల చేపడుతున్న ఇంటింటి చెత్త సేకరణను పనులను పరిశీలించి స్థానిక పంచాయతీ కార్యదర్శి యూ. హిదయతూల్లాను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పంచాయతీ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని... చెత్త సేకరణను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని. స్వర్ణాంధ్ర– స్వచ్ఛంధ్ర లో పంచాయతీని ముందంజలో నిలపాలని సూచించారు. పంచాయతీలో నిర్దేశిత పనులను, సర్వేలను ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎప్పటికప్పుడు పెండింగ్ లేకుండా పూర్తిచే యాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్, కార్మికులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి రూ.1,10,116 విరాళం

గాండ్లపెంట ,మేజర్ న్యూస్ : గాండ్లపెంట మండలంలోని చిన్నమిట్ట వద్ద శ్రీ ధర్మ శాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణం వేగంగా రూపుదిద్దు కుంటుంది. కదిరి నియోజకవర్గ పరిధిలోని నల్లచెరువు మండల కేంద్రానికి చెందిన సుపరిచితుడు, రియాల్టర్ పాలెం సుధాకర్ అయ్యప్ప స్వామి ఆలయానికి ఎలక్ట్రి కల్ పరికరాల కోసం ఆలయ కమిటీ సభ్యులు సంప్రదించగా రూ.1,10,116 లు విలువ చేసే ఎలక్ట్రికల్ వస్తువులను అంద జేస్తానని పేర్కొన్నట్లు తెలిపా రు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నరసింహ గౌడ్, రఘునాథరెడ్డి, సూర్య శేఖర్ రెడ్డి , వేణు గోపాల్, మోహన్, రమణ, తదితరులు పాల్గొన్నారు.



# షాదీ మహల్ నిర్మించండి.. పాఠశాలలో సమస్యలు తీర్చండి

**- ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జ్ పరిటాల శ్రీరామ్ కు మైనార్టీలు విజ్ఞప్తి**
**- ముస్లిం నాయకులతో కలిసి స్థలాన్ని పరిశీలించిన శ్రీరామ్**
**- బాలికల జడ్పీ హైస్కూల్ ని సందర్శించిన శ్రీరామ్**



**శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:** ధర్మవరం పట్టణంలో మైనార్టీల కోసం షాదీ మహల్ నిర్మించాలని తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ పరిటాల శ్రీరామ్ కు ముస్లిం నాయకులు విజ్ఞప్తి చేశారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఉన్న శ్రీరామ్ ను పట్టణానికి చెందిన పలువురు ముస్లింలు కలిశారు. పోతుకుంట వద్ద మైనార్టీలకు ఉన్న స్థలంలో షాదీ మహల్ నిర్మించాలని వారు విజ్ఞప్తి చేశారు. దీనిపై వెంటనే స్పందించిన శ్రీరామ్ స్థలాన్ని నాయకులతో కలిసి పరిశీలించారు. అక్కడ షాదీ మహల్ నిర్మాణానికి అవసరమైన పరిస్థితుల గురించి ఆరా తీశారు. త్వరలోనే ఎంపీ పార్థసారధిని కలుద్దామని హామీ ఇచ్చారు. మరోవైపు పట్టణంలోని జి.వి.ఇ. జడ్పీ హైస్కూల్ సమస్యలను శ్రీరామ్ దృష్టికి తీసుకురాగా.. ఆయన నేరుగా పాఠశాలకు వెళ్లి అక్కడ పరిస్థితులను పరిశీలించారు. ముఖ్యంగా అక్కడగతంలో సభా వేదిక నిర్మించగా... అందులోకి రావి చెట్టు ఊడలు దిగి కూలేందుకు సిద్ధంగా ఉందని ఉపాధ్యాయులు శ్రీరామ్ దృష్టికి తీసుకొచ్చారు. అలాగే రెండు గదులు కూడా పూర్తిగా మరమ్మతులకు గురయ్యాయన్నారు. వంట చేసేందుకు సరైన సౌకర్యాలు కూడా లేవని శ్రీరామ్ కు తెలిపారు. వాటన్నింటిని స్వయంగా శ్రీరామ్ పరిశీలించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి.. గదుల మరమ్మతులు, నూతన గదుల నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రాప్తాడు ఎమ్మెల్యే, తన మాతృమూర్తి పరిటాల సునీత కూడా ధర్మవరంలోనే చదివారన్నారు. ఆ రోజుల్లో సౌకర్యాలు సరిగా లేక ఆమె ఉన్నత చదువులు చదువు కోలేకపోయారన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు నాగూర్ హుస్సేన్, రాళ్లపల్లి షరీఫ్, షాషావలి, పటాన్ బాబు ఖాన్, పోరాల్ల మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# ధర్మవరం యువతకు ఉచిత బ్యాంకింగ్ శిక్షణ

**- సద్వినియోగం చేసుకోవాలని హరీష్ బాబు పిలుపు**



శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్: ధర్మవరం నియోజకవర్గంలోని డిగ్రీ పూర్తి చేసుకున్న నిరుద్యోగ యువత కోసం మంత్రి సత్యకుమార్ యాదవ్ సూచనలతో, సంస్కృతి సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీ గురు రాఘవేంద్ర కోచింగ్ సెంటర్, నంద్యాలలో ప్రత్యేక ఉచిత బ్యాంకింగ్ శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేశారు. అవకాశాన్ని ప్రతి నిరుద్యోగి ఉచిత శిక్షణ ద్వారా సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కార్యాలయ ఇన్చార్జ్ హరీష్ బాబు పిలుపునిచ్చారు. బ్యాంకింగ్ రంగంలో స్థానిక యువతకు ఉద్యోగావకాశాలను కల్పించి, వారి భవిష్యత్తు ఉజ్వలంగా తీర్చిదిద్దే లక్ష్యంతో మంత్రి సత్యకుమార్ యాదవ్ ఈ శిక్షణా కార్యక్రమాన్ని ప్రతిపాదించారన్నారు. శిక్షణ కోసం సెప్టెంబర్ 16వ తేదీన ఒక ప్రవేశ పరీక్ష ఏర్పాటు చేస. ఆ పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 50 మంది అభ్యర్థులను ఎంపిక చేసి, ఉద్యోగం సాధించే వరకు వారికి ఉచిత భోజన, వసతి, ప్రొఫెషనల్ శిక్షణ అందించనున్నారన్నారు.

ధర్మవరం నియోజకవర్గంలోని నిరుద్యోగ యువత ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సంస్కృతి సేవా సమితి ప్రతినిధులు మరియు మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు కోరారు. ఈ శిక్షణ ద్వారా స్థానిక యువతకు ఉన్నతమైన జ్ఞానం, నైపుణ్యం, మరియు బ్యాంకింగ్ రంగంలో మెరుగైన ఉద్యోగావకాశాలు లభిస్తాయని వారు పేర్కొన్నారు. మరిన్ని వివరాల కోసం మరియు ప్రవేశ పరీక్షలో పాల్గొనడానికి మల్లికార్జున ( 79982 56789), నరేంద్ర ( 94904 42576) నంబర్లను సంప్రదించవచ్చని వారు తెలిపారు.

# అర్హులందరికీ నాణ్యమైన భోజనాన్ని అందించండి

**- ఆర్డీవో మహేష్**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** అర్హులైన అందరికీ నాణ్యమైన భోజనాన్ని పట్టణములోని అన్నా క్యాంటీన్లలో పంపిణీ చేయాలని ఆర్డీవో మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణములోని అన్న క్యాంటీన్ ను ఆకర్షణకంగా తనిఖీ చేశారు. భోజనం యొక్క పదార్థాలను కూడా వారు పరిశీలించారు. అనంతరం లబ్ధిదారులతో మాట్లాడుతూ ఆహారం యొక్క నాణ్యత, రుచి, పరిమాణం గూర్చి అడిగి తెలుసుకున్నారు. తాగునీటి సౌకర్యం మరుగుదొడ్లు పరిశుభ్రత హైజిన్ తదితర అంశాలను తనిఖీ చేయడంతో పాటు వంటశాలలో శుభ్రత వాడే పదార్థాల నాణ్యత లబ్ధిదారుల రిజిస్టర్, రికార్డుల నిర్వహణ కూడా వారు పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ సిబ్బందికి నాణ్యతలో ఎలాంటి రాజీ లేకుండా సమయానికి భోజనం అందించడంతో పాటు శుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# సింగల్ విండో అధ్యక్షులు బాధ్యతలు స్వీకరణ



**రొద్దం, మేజర్ న్యూస్ :** ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి కార్యాలయంలో సింగిల్ విండో అధ్యక్షులుగా బుధవారం నీరుగంటి వీరాంజనేయులు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మకు కృతజ్ఞతలు తెలిపారు. తెదేపా నాయకులు, కార్యకర్తలు అధ్యక్షుడికి పూలమాలలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అందరికీ స్వీట్లు పంచి పెట్టారు.

# త్వరలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**-కార్డులను పరిశీలించిన తహశీసిల్దార్ ,సి ఎస్ డి టి**



**రాప్తాడు మేజర్ న్యూస్ :** మండలంలోని రేషన్ కార్డు లబ్ధిదారులకు క్యూఆర్ కోడ్ తో ఉన్న స్మార్ట్ రేషన్ కార్డులను త్వరలో పంపిణీ చేస్తామని తహసిల్దార్ విజయ కుమారి , సి ఎస్ డి టి జ్యోతి అన్నారు . బుధవారం క్యూఆర్ కోడ్ తో ఉన్న స్మార్ట్ రేషన్ కార్డులు తాసిల్దార్ కార్యాలయానికి చేరాయి ఈ సందర్భంగా వాటిని తాసిల్దార్ రెవెన్యూ సిబ్బంది పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 12,712 రేషన్ కార్డులు ఉన్నాయని వాటి స్థానంలో ప్రభుత్వం నూతనంగా క్యూఆర్ కోడ్ తో ఉన్న స్మార్ట్ రేషన్ కార్డులను అందుబాటులోకి తీసుకు వచ్చిందని త్వరలోనే ఉన్నతాధికారులతో చర్చించి రేషన్ షాపుల ద్వారా కార్డులను పంపిణీ చేస్తామని సూచించారు .ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# బాల్య వివాహ నిర్మూలనకు ప్రతి ఒక్కరు సహకరించాలి

**- బాలల హక్కుల పరిరక్షణకు అందరి కృషి అవసరం**
**- సిడిపిఓ లక్ష్మి**





**ధర్మవరం టౌన్ మేజర్ న్యూస్:** బాల్య వివాహాలను అరికట్టడంలో అరికట్టడంలో ప్రతి ఒక్కరికి సహకారం ఎంతో అవసరమని అదే హక్కుల పరిరక్షణకు మనందరం కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ధర్మవరం ఐసిడిఎస్ సిడిపిఓ లక్ష్మీ పేర్కొన్నారు. వివాహ నిర్మూలన కోసం కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల నందు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ లక్ష్మీ జిల్లా బాలల పరిరక్షణ విభాగం నుండి మురళీధర్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ఆధ్వర్యంలో కస్తూరిబా గాంధీ పాఠశాల నందు విద్యార్థులకు బాలల హక్కులు ,పరిరక్షణ మరియు బాల్యవివాహాల వలన జరిగే అనర్థాలపై స్సు నిర్వహించారు. బాల్య వివాహ నిర్మూలన వ్యవస్థలు అత్యవసర సమాచారం కొరకు సంప్రదించాల్సిన ఫోను నెంబర్లు 1098,100,181 గురించి అవగాహన కల్పించటమైనది పరిసరాలు పరిశుభ్రత, చదువు యొక్క ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం పాఠశాల విద్యార్థినిలు, ఉపాధ్యాయులు మరియు సిబ్బంది తో కలసి బాల్య వివాహ నిర్మూలనకు ప్రతి ఒక్కరి బాధ్యతగా ఒక ప్రతిజ్ఞను చేశారు. కార్యక్రమంలో ధర్మవరం ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీదేవి, ప్రిన్సిపాల్ కళ, శ్రీ ఆనంద్ సోషల్ వర్కర్ మహిళ పోలీస్ నందిని మరియు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

# బూచేపల్లిలో ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** మండలంలోని బూచేపల్లి గ్రామానికి చెందిన గ్రామానికి చెందిన శివ శంకర్(39) అనే వ్యక్తి చిత్తచెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటుచేసుకుంది. మృతునికి భార్య సుజాతతో పాటు ఇద్దరు పిల్లలు ఉన్నారు. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు ఇలా ఉన్నాయి. బూచేపల్లి గ్రామానికి చెందిన శివశంకర్ గత కొద్ది రోజులుగా గోరంట్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఎదురుగా ఒక టీ దుకాణాన్ని నిర్వహించుకుంటూ కుటుంబ జీవనం సాగిస్తున్నట్లు తెలిపారు. అయితే బుధవారం రోజువారి కార్యక్రమంలో భాగంగా తన భార్యతో కలిసి హోటల్లో ఉంటూ పాలసముద్రం వద్ద గల గ్రేట్ ఇంటర్నేషనల్ స్కూల్లో తన కుమారుడు చదువుతున్న నేపథ్యంలో ఆ కుమారుని పలకరించి అనంతరం స్వగ్రామానికి వెళ్లి వస్తానని వారికి చెప్పి వెళ్లినట్లు తెలుస్తోంది. స్వగ్రామంలో ఊరి చివర గల సొంత పొలం వద్ద వరకు ద్విచక్ర వాహనంలో వెళ్లి చింత చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆత్మహత్యకు గల కారణాలు పోలీసుల విచారణలో తెలియాల్సివుంది. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# సోమశేఖర్‌ను సన్మానించిన మైనార్టీలు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** రాష్ట్ర హ్యాండిక్రాఫ్ట్ డైరెక్టర్ సోమశేఖర్ ను మైనార్టీ లు ఘనంగా సన్మానిచ్చారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఆయనను డైరెక్టర్ నియమించడం జరిగింది. దీనితో మైనార్టీ యువ నాయకుడు ఉమర్ ఖాన్ ఆ ఆధ్వర్యంలో సోమశేఖర్ నివాసానికి వెళ్లి పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. భవిష్యత్ లో మరిన్ని ఉన్నత పదవులు రావాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి, మాజీ ఉపసర్పంచ్ సుబ్బారాయుడు, వహిద్, షఫీ, అల్లాభాకాష్, మునఫ్, ఫిరోజ్, షశావాలి, మాజీ వార్డ్ మెంబెర్ ఫయాజ్ అహమద్, చంద్ బాషా, షఫీ, ముజహిద్ పాల్గొన్నారు.

# ఘనంగా ఎంపి పార్థసారథి జన్మదిన వేడుకలు



గోరంట్ల, మేజర్ న్యూస్ : హిందూపురం పార్లమెంట్ సభ్యులు బికే పార్థసారథి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించరు. అయన 67వ జన్మదిన సందర్బంగా పట్టణం లోని వినాయక గుడిలో ప్రతేక పూజలు చేశారు. అనంతరం పెద్ద ఎత్తున కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచడం జరిగింది. పార్థసారథి నాయకత్వం జిందాబాద్ అని నినాదాలు చేశారు. అలాగే అయన జన్మదిన వేడుకలు పురస్కరించుకొని అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి దేవా నరసింహప్ప, మండలం ప్రధాన కార్యదర్శి అశ్వార్థరెడ్డి, రాజారెడ్డి, మనోహర్, నరసింహ మూర్తి, నరసారం ప్రభాకర్ శీనా, మాణిశంకర్ రెడ్డి, రామస్వామి, నిలకంఠ రెడ్డి, ఆంజనేయులు, నరసింహప్ప, నరేంద్ర కిరణ్ తో పాటు పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్ర కుంచిటిగ వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన లక్ష్మీనారాయణ



మడకశిర మేజర్ న్యూస్ : ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్కలిగ కుంచిటిగా చైర్మన్‌గా లక్ష్మీనా రాయణ బుధవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా చైర్మన్ లక్ష్మీ నారాయణ కు వారు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, చైర్మన్ పదవి రావడానికి కృషి చేసిన ఎంఎల్‌ఏ ఎంఎస్ రాజుకు , మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామి, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, కూటమి నాయకులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మహిళా చట్టాలపై అవగాహన



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్: సత్యసాయి జిల్లా మహిళాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ ,సాధికారత డైరక్టర్ ప్రమీల ఆదేశాల మేరకు మహిళా చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని బుధవారం ఐసిడిఎస్ సిడిపిఓ కార్యాలయంలో నిర్వహించారు. అవగాహన సదస్సు లో భాగంగా అంగన్ వాడి కార్యకర్తలకు, మహిళా చట్టాలు వాటి ప్రాధాన్యత వాటి వలన ఉపయోగాలు, ప్రజలకు వీటిపై ఏ విధంగా అవగాహన కల్పించాలి అనే అంశాల పైన పలువురు అధికారులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బేటి బచావో- బేటి పడావో గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి సిడిపిఓ జయంతి డిఎంహెచ్వో సిబ్బంది డిహెచ్‌ఈఓ , రామలక్ష్మమ్మ డివి సెల్ కౌన్సిలర్ ఉమాదేవి సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి అండగా ఉంటాం : ఎమ్మెల్యే



తనకల్లు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ముల్లోళ్ళపల్లి చెంది న టీడీపీ కార్యకర్త మేకల భీమన్న అప్పుల భారాన్ని తట్టుకోలేక పురుగుల మందు తాగి ఆత్మ హత్యకు పాల్పడ్డాడు. విషయం తెలుసు కున్న కదిరి నియోజ కవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ బుధవారం మృతుడు భీమన్న అంత్యక్రియల్లో పాల్గొని, పార్థివ దేహానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం ఎమ్మెల్యే కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యంగా ఉండాలని సూచి స్తూ.. భీమన్న కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామన్నారు. ఎమ్మెల్యే వెంట తెలుగు యువత మండల అధ్యక్షుడు కావడి ప్రవీణ్ కుమార్ తోపాటు టిడిపి నాయకులు, గ్రామ స్థులు, తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంక్ సేవలు సద్వినియోగం చేసుకోండి



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : ఏడిసిసి బ్యాంకు సేవలను ఖాతా దారులు, రైతులు, మహిళ సంఘం సభ్యులు సద్విని యోగం చేసుకోవాలని బ్యాంకు మేనేజర్ వెంకటాచలం తెలి పారు. బుధవారం స్థానిక సచివాలయం నందు నాబార్డ్, ఆప్కాబ్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ బ్యాంకు నందు ఎకౌంటు ఓపెనింగ్, ఆధార్, అనుసం ధానము, సైబర్ మోసాలపై, అవగాహన తెలియ జేయడం జరుగుతుందన్నారు. తమ బ్యాంకు పరిధిలోని రైతులు, ఖాతాదారులు మహిళా సంఘం సభ్యులు బ్యాంకు సేవలను సద్విని యోగం చేసుకోవాలన్నారు. ఈ కార్య క్రమంలో సూపర్వైజర్ బ్రహ్మాచారి, ఓడి చెరువు చైర్ పర్సన్ తుమ్మల మహబూబ్ బాషా, అల్లాపల్లి చైర్ పర్సన్, శివారెడ్డి, సీ.ఈ.ఓ, రామ్మోహన్, సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు.

## ఉన్నత పాఠశాలకు కుర్చీలు అందజేత



మడకశిర రూరల్ న్యూస్: మడకశిర మండలం మెలవాయి గ్రామం లోని ఉన్నత పాఠశాలకు రిటైర్డ్ ప్రిన్సిపల్ కె,సత్యనారాయణ రావు బుధవారం రోజు పాఠశాల ప్రధానోపాధ్యాయులు. రామకృష్ణ, ఉపాధ్యాయుల ఆధ్యర్యలో కుర్చీలను అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా.. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, మాట్లాడుతూ.. ఆగష్టు15న జరిగిన స్వతంత్ర దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అథితిగా విచ్చేసిన సత్య నారాయణ రావు ఆరోజు ఇచ్చిన మాట ప్రకారం పాఠశాల అభివృద్ధి కోసం తన వంతు సాయంగా కుర్చీలను పాఠశాలకు అందజేశారని తెలియజేశారు.

# మారని మధ్యాహ్న భోజనం తీరు

**- ఇంటి భోజనం తింటున్న విద్యార్థులు**

**- పట్టించుకోని పాలకులు, అధికారులు : హిందూపురం ఏఐఎస్ఎఫ్ టౌన్ కన్వీనర్ పవిత్ర**



**హిందూపురం అర్బన్ మేజర్ న్యూస్:** హిందూపురం పట్టణంలోని ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నాయకులు హిందూపురం టౌన్ కన్వీనర్ పవిత్ర ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో మధ్యాహ్న భోజనం పరిశీలించి రాష్ట్ర ప్రభుత్వం చాలా ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వ పాఠశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజన ప్రారంభించింది ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో సన్నబియ్యాన్ని సప్లై చేసి వాటిని విద్యార్థులకు వండి పెట్టాలని చెప్పినప్పటికీ ప్రభుత్వ పాఠశాలలో దీనికి భిన్నంగా స్టోర్ బియ్యముతో వండిన అన్నాన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పెడుతున్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థినిలకు మెనూ ప్రకారం నాణ్యమైన మధ్యాహ్నం భోజనాన్ని అందించాలని కోరారు విద్యార్థినులకు ఇచ్చే కోడిగుడ్లు కూడా చాలా చిన్నవిగా ఉన్నాయి మంచి కోడిగుడ్లను సప్లై చేసే విధంగా చూడాలని, వీరికి వంటగది లేకపోవడం వల్ల ఎక్కడో వండిన అన్నాన్ని తీసుకోవచ్చు పాఠశాల విద్యార్థినీలు వడ్డిస్తున్నారు. కనుక వీరికి వంటగదిని ఏర్పాటు చేయాలని విద్యాశాఖ అధికారులు స్పందిచి విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించే విధంగా విద్యార్థినిలు దాదాపు 50 శాతం మంది ఇంటి నుండి లంచ్ బాక్స్ లు తీసుకొని వచ్చి తింటున్నారు నాణ్యమైన భోజనం అందించకపోవడం వలన విద్యార్థులు ఇంటి నుండి లంచ్ బాక్స్ లు తీసుకొని వచ్చి తింటున్నారు జిల్లా విద్యాశాఖ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘంగా కోరుతున్నాము లేనిపక్షంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహి స్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో హిందూపురం పట్టణ గర్ల్స్ కన్వీనర్ పవిత్ర, శిరీష, సవింద్ర, హిందూపురం పట్టణ నాయకులు గౌరీశంకర్, వంశీ, అజయ్, గిరీష్, పాల్గొన్నారు.

## పంటల సాగులో సస్యరక్షణ చర్యలు పాటించాలి



తలుపుల, మేజర్ న్యూస్ : జిల్లా వనరుల కేంద్రం రైతు శిక్షణ కేంద్రం వారి ఆధ్వర్యంలో గొల్ల పల్లి తాండ గ్రామం తలుపుల మండలం లో రైతు శిక్షణా కార్య క్రమాన్ని నిర్వ హించడం జరిగింది . ఇందులో భాగంగా అనంతపురం డాట్ సెంటర్ శాస్త్రవేత్త కే. రామసుబ్బయ్య మాట్లాడుతూ గొల్ల పల్లి తండా గ్రామం రైతులు ఎక్కువగా వేరుశనగ టమోటా పంటలు సాగు చేస్తు న్నందున ఆయా పంటలలో సస్యరక్షణ చర్యలు పంట సాగు విధానము, పంటలలో తెగుళ్లు పురుగులు వాటి నివారణలో తీసుకోవాల్సిన జాగ్ర త్తలు గురించి రైతులకు వివరించడం జరిగింది. ఇందులో భాగంగానే ఏడిఏ శైల కుమారి మాట్లాడుతూ ప్రకృతి విపత్తులో నిర్వహణ గురించి ప్రకృతి విపత్తులు సంభవించినపుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి రైతులకు వివరించడం జరిగింది. తరువాత మండల వ్యవసాయ అధికారి నాగ మధు సూదన్ మాట్లాడుతూ వ్యవసాయ శాఖలో అమలవుతున్న స్కీముల గురించి రైతులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఈఓ రాఘవేంద్ర, వీఐఏ సుధాకర్, సిఎస్ఎ సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## తనకల్లులో రేషన్ బియ్యం సీజ్

**- 169 కిలోల బియ్యం సీజ్**

తనకల్లు, మేజర్ న్యూస్ : ప్రభుత్వం పేదలకు అందిస్తున్న రేషన్ బియ్యం పక్కదారి పడుతున్నట్లు ఆరో పణలు వినిపిస్తున్నాయి. కొందరు డీలర్లు పేదలకు ఇచ్చే బియ్యాన్ని నేరుగా అమ్ముకుంటున్నట్లు మండల కేంద్ర వాసులు బహిరంగంగా ఆరోపణలు గుప్పిస్తున్నారు. ఈ క్రమంలో మండల కేంద్రంలో హోటల్, దుకాణాలలోరేషన్ బియ్యం ఉన్నా యన్న సమాచారం మేరకు ఆర్ఐ అశోక్ పరిశీలించి, సిఎస్డి టి వెంకటరెడ్డికి సమా చారం తెలపగా 169 కేజీల రేషన్ బియ్యా న్ని సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ విషయంపై సిఐడిటి వెంకటరెడ్డిని వివరణ కోరగా.. సీజ్ చేసిన బియ్యం వివరాలు, తరలించిన వారి ఆధారాలను ఉన్నతాధికారులకు నివేదిక రూపంలో పంపిస్తున్నట్లు సిఎస్‌డిటి వెంకట్ రెడ్డి తెలిపారు.



## అంగన్వాడీ యూనియన్ మహాసభలను జయప్రదం చేయండి




పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : పుట్టపర్తిలో నిర్వహించే అంగన్వాడి వర్కర్స్ యూనియన్ అనుబంధ సంఘం) మహాసభలను జయప్రదం చేయాలని శ్రీ సత్య సాయి జిల్లా యూనియన్ నాయకులు తెలిపారు. పుట్టపర్తిలోని సాయి ఆరాం లో ఐదవ తేదీన నిర్వహించనున్నామని, ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా అంగన్వాడి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సుబ్బారావమ్మ , రాష్ట్ర సిఐటియు సీనియర్ నాయకులు ఓబులు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి %జూ% వెంకటేష్, సత్యసాయి జిల్లా అంగనవాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు, కోశాధికారి, మహబూన్నిసా, వి శ్రీదేవి, శ్రీదేవి అంగన్వాడి జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్న ఉన్నారని, శుక్రవారం ఉదయం 9 గంటలకు మహాసభ ప్రారంభమవుతుందని, దీనికి అందరూ హాజరు కావాలని తెలిపారు. ఈ మహాసభలో అంగన్వాడీ వర్కర్ల సమస్యలపై చర్చించి పలు తీర్మానాలు రూపొందించి వాటిపై రాబోవు రెండు సంవత్సరాల పాటు సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేస్తామని, అదేవిధంగా ఉద్యోగులలో మూడవ తరగతి ,నాలుగవ తరగతి ఉద్యోగులుగా గుర్తిస్తామని ప్రభుత్వం అంగీకారం కుదిరినట్లు తెలిపారు. కావున కూటమి ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని ఈ మహాసభల ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లేందుకు అందరూ ఈ సభలను జయప్రదం చేయాలని కోరారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



నల్లమాడ, మేజర్ న్యూస్ : మండలం లోని కొండ్రవారిపల్లికి గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు నరసపు లక్ష్మీ , గంగులప్ప కుమా రుడు మధు వివాహా నికి పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మండ ల కేంద్రంలోని షాదీ మహల్ లో జరిగిన ఈ వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూ వరులను ఆశీర్వదించి శుభాకాంశాలు తెలి యజేశారు. శాసన సభ్యులతో పాటు పలువురు తెదేపా నాయకులు హాజరై నూతన వధూ వరులను ఆశీర్వదిం చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సామకోటి ఆది నారాయణ, నల్లమాడ సర్పంచ్ ఆర్ భారతి ,మండల కన్వీనర్ మైలే శంకర్, డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు, కోట్ల మంజూ రెడ్డి, సలాం ఖాన్, సింగల్ విండో చైర్మన్ రమణారెడ్డి, నీతీష్ కుమార్ (సోను)బి. కె. కేశవరెడ్డి, రమణ, నాగరాజు,వెంకటరమణ నాయుడు, మైలే రామచంద్ర, డీలర్లు, ఎం శంకర, ఎన్ గంగరాజు, అబ్బాస్ ఖాన్, కే శంకర, మణి కుమారి, అరవింద్ బాబు, బాబా వలి, పాపారాయుడు, పూల రామయ్య, తెలుగుదేశం నాయ కులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారత క్రీడాకారులుగా ఎదగాలి..

## – క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్

**అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** క్రీడాస్ఫూర్తితోఆటలు ఆడాలని భవిష్యత్తుకాలంలో భారతక్రీడాకారులుగా ఎదగాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, సూచించారు. స్థానిక ఆర్ డి టి స్టేడియంలో బుధవారం ఉదయం జరిగినఏ సి ఏ అండర్ – 19 క్రికెట్ టోర్నీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ఆంధ్ర ప్రెసిడెంట్ వర్సెస్ బరోడాజట్లమధ్యనిర్వహించిన మ్యాచ్ కు టాస్ ద్వారా టోర్నీని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రికెట్ టీంల క్రీడాకారులను పరిచయం చేసుకొని వారిలో ఉత్సాహాన్ని నింపారు. అనంతరం జిల్లా కలెక్టర్ క్రీడాకారులనుఉద్దేశించి మాట్లాడుతూ అనంత వేదికగా జరుగుతున్న క్రికెట్ టోర్నీలో భవిష్యత్తు భారతదేశ క్రీడాకారులుగా రాణించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, వి పిలుపునిచ్చారు. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అనంతపురం జిల్లా క్రికెట్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నగరంలోని ఆర్డిటి క్రీడా మైదానంలో ఏసీఏ అండర్– 19 క్రికెట్ టోర్నమెంట్



ప్రారంభించడం తనకుఎంతో సంతోషంగా ఉందన్నారు. అన్ని క్రీడలకు అనంతపూర్ ఆర్ డి టి చాలా గర్వకారణం అని కొనియాడారు. అనంతపురం వేదికగా దులీప్ ట్రోఫీ క్రికెట్ టోర్నీని విజయవంతంగా గత ఏడాది నిర్వహించడం చాలా హర్షించదగ్గ విషయమని కొనియాడారు. క్రీడాకారులకు ఈ టోర్నీ ఎంతో దోహదం చేస్తుందని తమ క్రీడా ప్రతిభ పటావాలతో రాణించడం ద్వారా భవిష్యత్తు క్రీడాకారులుగా ఎదిగేందుకు ఎంతో అవకాశాలు ఉంటాయన్నారు. అండర్ 19 క్రీడా పోటీలు భవిష్యత్తును మలుపు తిప్పే క్రీడా పోటీలని వీటిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. క్రికెట్ తో తనకు చాలా అనుబంధం ఉందని అంతేగాక తనకు క్రికెట్ అంటే చాలా ఇష్టమని తాను కూడా విజయవాడ వేదికగా జరిగిన ఐఏఎస్ క్రికెట్ లీగ్ పోటీలలో తమ జట్టు విజేతగా నిలిచిందన్నారు. క్రీడాకారులకు ఇదో మంచి అవకాశమని ఇందులో బాగా రాణించాలని ఆయన ఆకాంక్షించారు. భవిష్యత్తును తీర్చిదిద్దుకునేందుకు ఇలాంటి టోర్నీలు ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. ప్రస్తుత తరుణంలో యువతతో పాటు ఇతరులు కూడా క్రీలా పట్ల ఆసక్తి కలిగి ఆయా క్రీడల నైపుణ్యాలను పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా క్రీడల వల్ల మానసిక ఉల్లాసంతో పాటు శారీరిక దృఢత్వం పెరుగుతుందని తద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చునని పేర్కొన్నారు. యువత దురవాట్లకు దూరంగా ఉండేందుకు క్రీడలు ఎంతగానోతోడ్పడతాయన్నారు. క్రీడల నుంచే గెలుపు ఓటముల గురించి యువతకు తెలుసుకొనే అవకాశం ఉంటుందన్నారు.

## పుట్టపర్తిలో వైఎస్ఆర్సిపి విస్తృత స్థాయి సమావేశం

### – హాజరైన జిల్లా ఎస్సీ అధ్యక్షులు జమ్మానిపల్లి నరసింహామూర్తి



మడకశిర మేజర్ న్యూస్: వైయస్ఆర్ సీపీ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ అధ్యక్షతన పుట్టపర్తి జిల్లా కేంద్రంలో బుధవారం నిర్వహించిన పార్టీ విస్తృతస్థాయి సమావేశానికి వైఎస్ఆర్సిపి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు జమ్మా నిపల్లి నరసింహామూర్తి హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హిందూపురం పార్లమెంట్ నియోజకవర్గాల పరిశీలకులు రమేష్ రెడ్డి అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అన్ని అనుబంద విభాగాల అధ్యక్షులు తో జిల్లాలోని అనుబంధ కమిటీలకు సంబంధించి విస్తృతంగా చర్చించి, పార్టీ విధివిధానాలపై వారు నాయకులకు దిశ నిర్దేశం చేశారు.

## శివాపురంలో అక్రమ కొళాయిలపై ఇంటింటి సర్వే..

### – మున్సిపల్ కమిషనర్ పగడాల జగన్నాథ్



మడకశిర మేజర్ న్యూస్ : మున్సిపల్ పరిధిలోని కొళాయి కనెక్షన్లను క్రమబద్ధీకరించుటకు మున్సిపల్ కమిషనర్ పగడాల జగన్నాథ్ సచివాలయ సిబ్బంది మున్సిపల్ సిబ్బంది కలిసి బుధవారం ఇంటింటి సర్వే నిర్వహించుచున్నారు. ప్రస్తుతం ఉన్న ప్రతి ఇంటి ముందు ఉన్న నీటి మీది కుళాయి తొలగించి ప్రతి 30 గృహాలకు కలిపి ఒక వీధి నీటి కుళాయి ఏర్పాటు చేయాలని అధికారులకు ఆయన సూచించారు. ఈ సందర్భంగా పట్టణంలోని శివాపురం కాలనీలోని పలు గృహాలను వారు పరిశీలించి అక్రమ కులాయి కలెక్షన్లను తొలగించాలని, అదేవిధంగా దారిద్ర రేఖకు దిగువన ఉన్న పేద ప్రజలు 200 రూపాయలను చెల్లించి కుళాయి కనెక్షన్లను పొందవచ్చును అన్నారు. ప్రజలందరూ కుళాయి కనెక్షన్లు క్రమబద్ధీకరించుకొని మున్సిపల్ ఆర్థిక పరిస్థితికి తోడ్పడాలన్నారు.. మిగిలిన వారు 6500 రూపాయలు డిపాజిట్ చెల్లించి కుళాయి కనెక్షన్ పొందవచ్చునని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది , మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## 6న శ్రీ సాయి మాస్టర్ మైండ్స్ కళాశాలలో జాబ్ మేళా

### – రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థతో కలిసి నిర్వహణ

### – కళాశాల కరస్పాండెంట్ డా .పి బసవయ్య

– అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ, శ్రీ సాయి మాస్టర్ మైండ్స్ కళాశాల ఆధ్వర్యంలో ఈనెల 6న అనంతపురం జిల్లా కేంద్రంలోని శ్రీ సాయి మాస్టర్స్ మైండ్ డిగ్రీ కళాశాల ఆవరణంలో ఉదయం 9 గంటలకు 10 కంపెనీలతో కలిసి జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఆ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ పి బసవయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని నిరుద్యోగ, యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్, ఐటిఐ, డిప్లమో, ఫార్మసీ, ఎం ఫార్మసీ, నర్సింగ్, డిగ్రీ, బీటెక్, పీజీ పూర్తయి 18 నుండి 35 సంవత్సరాలు వయస్సు కలిగిన అభ్యర్థులు అర్హులని తెలిపారు. ఈ ఇంటర్వ్యూలకు హాజరయ్యే అభ్యర్థులు కచ్చితంగా, ఆధార్ కార్డు, పాస్పోర్ట్ సైజ్ ఫోటోలను తీసుకొని అర్హత గల వారు జాబ్ మేళాకు హాజరుకావాలని కరస్పాండెంట్ బసవయ్య తెలిపారు. మరిన్ని వివరాలకు సెల్ నెం: 7075468111, 8341366022 కు సంప్రదించాలని ఆయన తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు హెచ్టిటిపిఎస్://నైపుణ్యం. ఏపీ. జిఓవి.ఇన్/యూజర్– రిజిస్ట్రేషన్ లో రిజిస్టర్ చేసుకోవాలని ఆయన తెలిపారు.

## ఘనంగా శ్రీ లక్ష్మీ మహాగణపతి నిమజ్జనం

బుక్కపట్నం మేజర్ న్యూస్ : బుక్కపట్నం మండలం పరిధిలోని జానకంపల్లి గ్రామంలో శ్రీ లక్ష్మీ మహాగణపతి యూత్ ఆధ్వర్యంలో వినాయక నిమజ్జనం ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఎంతో భక్తిశ్రద్ధలతో వినాయక మండపాన్ని అలంకరించి ప్రత్యేక పూజలు చేసి పూజలు అనంతరం నిమజ్జనం చేశారు ఈ వినాయకుని లడ్డు ప్రసాదం కుంచపు రాజు 18,500 దక్కించుకోవడం జరిగింది అనంతరం ఈ కార్యక్రమాన్ని శ్రీ లక్ష్మీ గణపతి కోటర్స్ యూత్ జానకంపల్లి ఉత్సవ కమిటీ సభ్యులు గజేంద్ర సురేష్ వినోద్ తదితరుల ఆధ్వర్యంలో నిమజ్జన కార్యక్రమాల్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.




జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116



విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
ఎన్‌పీ కుంట




## డిపిఆర్ఓ వెంకట రమణ సేవలు ఎనలేనివి..

### – డిఐపిఆర్ఓ బాలకొండయ్య

అనంతపురము, మేజర్ న్యూస్ : అనంతపురము జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ నందు జిల్లాలో డి పి ఆర్ ఓ పి.వెంకట్రమణ అందించిన సేవలు ఎనలేనివని తెలిపారు. ప్రస్తుతం బాపట్ల జిల్లాకు వెంకట్రమణ అసిస్టెంట్ డైరెక్టర్ గా పదోన్నతి పొంది వెళుతున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో డిఐపిఆర్ఓ బాలకొండయ్య మాట్లాడుతూచాలాసంవత్సరాల సుదీర్ఘ కాలంగా వివిధ హోదాల్లో వెంకటరమణ సమాచార పౌర సంబంధాల శాఖలో అంకితభావం తో పనిచేసి అందరి మన్ననలు పొందారున్నారు. చిత్తూరు జిల్లా నుంచి సాధారణ బదిలీలో భాగంగా అనంతపురము జిల్లా లో డిపిఆర్ఓ గా పనిచేస్తూ శాఖకు వన్నె తెచ్చారన్నారు. బాపట్ల అసిస్టెంట్ డైరెక్టర్ గా సమర్థవంతంగా విధులు నిర్వర్తించి భవిష్యత్తులో వెంకటరమణ మరిన్ని పదవులు పొంది సమాచార శాఖ ఉన్నతికి దోహదపడాలని డిఐపిఆర్ బాలకొండయ్య ఆకాంక్షించారు. అనంతరం సన్మాన గ్రహీత వెంకటరమణ మాట్లాడుతూ అనంతపురంలో పనిచేసిన కాలంలో కార్యాలయపు అధికారి ఉద్యోగ సిబ్బంది అందించిన సహకారం జీవితంలో మరువలేనిదని అందరికీకృతజ్ఞతలు తెలిపారు అనంతరం డి పి ఆర్ ఓ వెంకట రమణను ఆత్మీయ సత్కారం చేసి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో సూర్యనారాయణ రెడ్డి, ఏపీ ఆర్వో ఫక్రుద్దీన్, సీనియర్ నాయకులు ప్రభావతి, దామోదర్ రెడ్డి, కమల్, ఆంజనేయులు, భాస్కర్, కాసిం తదితరులు పాల్గొన్నారు.

ఎన్.లక్ష్మీనారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం... 63011 07116

# అభివృద్ధి ద్వారానే జీవన ప్రమాణాలు మెరుగుపడతాయి

**- ధర్మవరం నియోజకవర్గ అభివృద్ధికి మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రత్యేక ప్రణాళిక**
**-బీజేపీ విస్తృతస్థాయి సమావేశంలో నాయకులు పిలుపు**



శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్: ఏ ప్రాంతం అభివృద్ధి చెంద అక్కడి ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని అందుకోసం మంత్రి సత్య కుమార్ యాదవ్ ధర్మవరం నియోజకవర్గ అభివృద్ధి కోసం కంకణబద్ధులై పని చేస్తున్నారని బిజెపి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్, మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు పేర్కొన్నారు. పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయంలో బుధవారం జరిగిన ధర్మవరం పట్టణ మరియు బీజేపీ మండల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు సత్యసాయి బీజేపీ జిల్లా అధ్యక్షులు జి.ఎం. శేఖర్ మరియు మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు మాట్లాడుతూ, ధర్మవరం నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలు విస్తృత స్థాయిలో జరుగుతున్నాయని, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో పలు ప్రధాన ప్రాజెక్టులు ఇప్పటికే పూర్తి అయ్యాయని, మరికొన్ని పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని వివరించారు. ధర్మవరం పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో రూ.23 లక్షలతో మౌలిక సదుపాయాల అభివృద్ధి, సిసి రోడ్ల నిర్మాణం, రూ.5 లక్షల హెచ్డిఎస్ ఫండ్స్‌తో ప్రాథమిక వసతుల నిర్మాణం, అలాగే రూ.13.50 లక్షలతో తారు రోడ్లు, టాయిలెట్లు వంటి హాస్పిటల్ అభివృద్ధి పనులు చేపట్టడం ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి మంత్రి సత్య కుమార్ యాదవ్ తెచ్చారని తెలిపారు. అదే విధంగా సంస్కృతి సేవా సమితి ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించేయమన్నారు. పోతుకుంట బీసీ కాలనీలో రూ.10 లక్షలతో ఆర్ ఓ ప్లాంట్ ప్రారంభించడం, ధర్మవరం పట్టణంలోని బీసీ, ఎస్సీ హాస్టళ్లలో 50 ఎల్పిహచ్ సామర్థ్యం గల ఆర్వో ప్లాంట్లను ఏర్పాటు చేయడం ద్వారా పరిశుభ్రమైన త్రాగునీరు అందించే ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. నేలకోట గ్రామం, నేలకోట తండాల్లో నీటి బోర్లు, సిసి రోడ్లు ఏర్పాటు చేశామన్నారు. అదనంగా, సీఎం సహాయనిధి ద్వారా రూ.4.51 కోట్లను లబ్ధిదారులకు అందించడం, ధర్మవరం పట్టణ తాగునీటి సరఫరా ప్రాజెక్ట్ కోసం రూ.2,54,64,746/- నిధులను మంజూరు చేయించడం, పట్టణంలో జంతు జనన నియంత్రణ కోసం కుక్కల స్టెరిలైజేషన్ కేంద్రం ఏర్పాటు వంటి ముఖ్యమైన పనులు పూర్తయ్యాయని వివరించారు. అంతేకాకుండా ధర్మవరం రామ్‌నగర్‌లో మౌలిక వసతుల అభివృద్ధి కోసం 15వ ఆర్థిక సంఘం నిధులతో రూ.122.87 లక్షల వ్యయంతో సిసి రోడ్లు, డ్రైన్లు, తాగునీటి పైప్‌లైన్ అమరిక, వాకింగ్ ట్రాక్ నిర్మాణానికి మంత్రి సత్య కుమార్ యాదవ్ శంకుస్థాపన చేశారని తెలిపారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం కట్టుబడి పనిచేస్తోంది. ప్రతి బీజేపీ కార్యకర్త అభివృద్ధి రాయబారిగా మారి ప్రభుత్వ పథకాలు, సదుపాయాలు ప్రతి ఇంటికి చేరేలా కృషి చేయాలనీ వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు చంద్రశేఖర్, రూరల్ మండల అధ్యక్షులు చంద్రశేఖర్ అధ్యక్షత వహించగా, జిల్లా ప్రధాన కార్యదర్శి ఓబులేసు, బిజెపి నాయకులు శ్యామ్ రావు, మైనార్టీ నాయకులు నబి రసూల్, కృష్ణాపురం జమీర్, నాగభూషణ, లక్ష్మీనారాయణ, కొండయ్య చౌదరి, చింతలపల్లి రమేష్, ధనుంజయ, వడ్డే శ్రీనివాసులు, బోయ నరసింహులు, రాధమ్మ, శారదమ్మ, నాగరత్నమ్మ, వరలక్ష్మి, ఓం ప్రకాష్, మహేష్ ప్రజాపతి, చంద్ర మహేష్, పట్టణ మరియు మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉచిత కంటి ఆపరేషన్ వైద్య శిబిరం కరపత్రాలు విడుదల

**రోటరీ క్లబ్ అధ్యక్షులు నాగభూషణం, కార్యదర్శి విజయ్ భాస్కర్**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని సాంస్కృతిక మండలి లో ఈ నెల 14వ తేదీన నిర్వహించబడే ఉచిత కంటి ఆపరేషన్ వైద్య శిబిరమును రోటరీ క్లబ్ వారు విడుదల చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు నాగభూషణ, కార్యదర్శి విజయభాస్కర్, కోశాధికారి నరేందర్ రెడ్డి, క్యాంపు చైర్మన్ డాక్టర్ సంకరపు నరసింహులు మాట్లాడుతూ పేద ప్రజలందరికీ కంటి వెలుగును ప్రసాదించడమే మా లక్ష్యము అని వారు తెలిపారు. ఈ శిబిరం ఈ నెల 14వ తేదీ ఆదివారం ఉదయం ఏడు గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ప్రభుత్వ ఉన్నత బాలుర పాఠశాల (వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా) నిర్వహించబడును అని తెలిపారు. ఈ శిబిరానికి దాతలుగా సంకారపు జయశ్రీ, డాక్టర్ సంకారపు నరసింహులు వ్యవహరిస్తున్నారని తెలిపారు. కంటి రోగులకు వైద్య చికిత్సలను అందించి, ఆపరేషన్కు అర్హులైన వారిని ఉచితంగా శంకర కంటి ఆసుపత్రి బెంగళూరుకు తీసుకొని వెళ్లి ఉచిత ఆపరేషన్తో పాటు ఉచిత అద్దాలు కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని పట్టణ, గ్రామీణ పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు, సోలి గాళ్ళ వెంకటేశులు, గర్రె రమేష్ బాబు, పెద్దారెడ్డి, శివయ్య హరినాథ్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# కొనసాగుతున్న క్రికెట్ టోర్నమెంట్

**- పర్యవేక్షించిన హరీష్ బాబు**



**ధర్మవరం టౌన్ మేజర్ న్యూస్:** ధర్మవరం పట్టణంలోని ఆర్డిటి మైదానంలో బుధవారం 15వ రోజు జరిగిన అటల్ బిహారి వాజ్‌పాయి స్మారక క్రికెట్ టోర్నమెంట్ సీజన్-2 పోటీలు ఉత్కంఠభరితంగా కొనసాగాయి. ఈ టోర్నమెంట్‌లో భాగంగా జరిగిన మూడు మ్యాచ్‌లు ప్రేక్షకులకు మంత్ర ముగ్ధులను చేశాయి. స్థానిక యువ క్రికెట్ ఆటగాళ్ల ప్రతిభకు వేదికైన ఈ పోటీల్లో ఆరు జట్లు తమ ప్రతిభను ప్రదర్శించాయి.

మొదటి మ్యాచ్‌లో ఫ్రెండ్స్ - లెవెన్స్ మరియు గణేష్ ఫ్రెండ్స్ - లెవెన్స్ జట్లు తలపడ్డాయి. మొదట బ్యాటింగ్ చేసిన ఫ్రెండ్స్ - లెవెన్స్ జట్టు 105 పరుగులు 2 వికెట్ల నష్టానికి సాధించింది. అనంతరం బరిలోకి దిగిన గణేష్ ఫ్రెండ్స్ - లెవెన్స్ జట్టు 106 పరుగులు 5 వికెట్ల నష్టానికి సాధించి, 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో శ్రేష్ఠ ప్రదర్శన కనబరిచిన షేక్ హుస్సేన్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది.

రెండవ మ్యాచ్‌లో నాయక్ వారియర్స్ మరియు లక్ష్మీ నరసింహ - లెవెన్స్ జట్లు తలపడగా, నాయక్ వారియర్స్ జట్టు 90 పరుగులు 7 వికెట్ల నష్టానికి సాధించింది. అనంతరం లక్ష్మీ నరసింహ - లెవెన్స్ జట్టు లక్ష్యాన్ని కేవలం 4 వికెట్లు కోల్పోయి 93 పరుగులు చేసి, 6 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో అద్భుత ఆల్‌రౌండ్ ప్రదర్శన చేసిన దివాకర్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ బహుమతి దక్కింది.

మూడవ మ్యాచ్‌లో బసంపల్లి టీమ్ కొండకమర్ల సూపర్ కింగ్స్ జట్ల మధ్య ఆసక్తికర పోటీ జరిగింది. బసంపల్లి జట్టు 95 పరుగులు 8 వికెట్ల నష్టానికి సాధించగా, కొండకమర్ల సూపర్ కింగ్స్ జట్టు 99 పరుగులు 3 వికెట్ల నష్టానికి సాధించి, 7 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో అద్భుత ప్రతిభ కనబరిచిన ప్రసాద్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది. జరిగిన మూడు మ్యాచ్‌లలో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ బహుమతులను గెలుచుకున్న షేక్ హుస్సేన్, దివాకర్, ప్రసాద్‌లకు బీజేపీ నాయకులు మరియు సీనియర్ క్రికెట్ ఆటగాళ్లు ప్రత్యేకంగా అభినందనలు తెలుపుతూ జ్ఞాపికలను అందజేశారు.

# మంత్రి సవితకు కృతజ్ఞతలు తెలిపిన రాష్ట్ర హ్యాండి క్రాఫ్ట్ డైరెక్టర్ సోమశేఖర్



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** రాష్ట్ర హ్యాండి క్రాఫ్ట్ డైరెక్టర్ గా అవకాశం కల్పనచ్చినందుకు మంత్రి సవితమ్మ కు సోమశేఖర్ కృతజ్ఞతలు తెలిపారు. పెనుకొండ పట్టణంలోని మంత్రి క్యాంప్ కార్యాలయం నందు రాష్ట్ర హ్యాండీ క్రాఫ్ట్ డైరెక్టర్ గా నియమితులైన గోరంట్ల మండలానికి చెందిన సోమశేఖర్ రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ కలిసి అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి కీ పులగ్గుచ్చును అందించి శాలువాతో సన్మానం చేశారు. అనంతరం అయన మాట్లాడుతు తనపై వున్న నమ్మకంతో ఈ పదవి ఇవ్వడం జరిగిందని, మంత్రి నమ్మకాన్ని నిలుపుకి భవిష్యత్తులో తెలుగుదేశం పార్టీ బలోపేతం చేయడానికి తన వంతు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి, సర్పంచ్ సరోజ నాగేనాయక్, మాజీ ఎంపిపి విద్య ధరణి, మాజీ సర్పంచ్ లు నరేష్, నీడిమామిడి, ఉత్తమరెడ్డి, నిమ్మల శ్రీధర్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తిరుపాల్, అజుము, గిరి, వేణు, చంద్ బాషా, బొబ్బిలి రాంమోహన్, హరీష్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వడ్డెర సంఘం ఆధ్వర్యంలో సన్మానం



**గోరంట్ల , మేజర్ న్యూస్ :** గౌనువారి పల్లి సింగిల్ విండో అధ్యక్షుడు వై రవి మోహన్ కు గోరంట్ల మార్కెట్ యార్డ్ డైరెక్టర్ అమర్నాథ్ లకు వడ్డెర సమక్షేమ సంఘం గోరంట్ల మండలం తరపున సన్మాన చేయడమైనది. అదే విధంగా వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణ గురించి చర్చించడమైనది. ఈ కార్యక్రమంలో వడ్డెర సాధికార కమిటీ రాష్ట్ర అధ్యక్షులు వడ్డే వెంకట్, మహేందర్, మనసముద్రం మాజీ సర్పంచ్ బాలకృష్ణ, రెడ్డిచెరువు పల్లి మాజీ సర్పంచ్ నీడిమమి దప్పమండల అధ్యక్షుడు కడప రామాంజి శ్రీనివాసులు, చలపతి వెంకటేష్, లక్ష్మీనారాయణ, సాయి గోవిందప్ప, రవికుమార్, గోవిందప్ప, హనుమన్న, బూదిలవాండ్లపల్లి రాము, గంగాధరప్ప, నాగరాజు, గుణశేఖర్, మదన్మోహన్, వెంకటేశు , అంజినప్ప, సూరి, మహేష్, సురేష్ మరియు గోరంట్ల మండలం నుంచి పెద్ద ఎత్తున వడ్డెర్ల కలిసి సన్మాన కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయడమైనది.

# నకిలీ సర్టిఫికెట్లు పెట్టిన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి



**అనంతపురం విద్య మేజర్ న్యూస్** డీఎస్సీ 2025 ఫలితాల్లో వచ్చిన అభ్యర్థులకు కౌన్సిలింగ్ జరుగుతున్న నేపథ్యంలో నకిలీ సర్టిఫికెట్లు పెట్టిన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు కృష్ణమూర్తి డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్ బాబును కలిసి ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు. నకిలీ సర్టిఫికెట్లు పెట్టే వారి వల్ల అర్హులైన వారికే అన్యాయం జరుగుతోందని, దీనిపై కఠిన చర్యలు తీసుకోవాలని కృష్ణమూర్తి కోరారు.

# ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నడుపుతున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

**శ్రీవాణి, ఉషోదయ, జ్యోతి, పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నడుపుతున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో డీఈవో కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పి ఎస్ ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రతిభ భారతి, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు ఓబులేసు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా కూడేరులో ఉన్నటువంటి శ్రీ వాణి పాఠశాల పక్కనే ఫర్టిలైజర్ షాపు ఉంది. విద్యార్థుల ఆరోగ్యానికి ఇబ్బంది జరుగుతుందని తెలిసినా కూడా ఓకే అపార్ట్మెంట్లో పాఠశాలను నడుపుతున్నారు. ఇదంతా తెలిసినా కూడా అక్కడున్నటువంటి విద్యాశాఖ అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు. దీనిపై వెంటనే విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలి. అలాగే ఉరవకొండలో ఉన్నటువంటి ఉషోదయ మరియు జ్యోతి పాఠశాలలో రేకుల షెడ్లలో తరగతులు నిర్వహిస్తున్నారు. అలాగే పాఠశాలకు వెళ్లే దారి కూడా అస్తవ్యస్తంగా ఉన్న పట్టించుకునే వాళ్ళు లేరు, అది మట్టి రోడ్డు కావడంతో వర్షాకాలం గుంతలు, మరియు వర్షపు నీరుతో నిండి ఉంటుంది, ఇలా పాఠశాలకు వెళ్లే విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న అలాగే ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నడుపుతున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని పిఎస్ఎఫ్, ఎన్ఎస్యుఐ, ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి ఎస్ ఎఫ్ ఉరవకొండ నియోజకవర్గం కార్యదర్శి హిరణ్య, నాయకులు ప్రిన్స్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# కబ్జాకు గురైన భూమిని కాపాడండి..

## - నిరసన తెలిపిన మాజీ నక్సలైట్లు..



**పుట్టపర్తి/పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కప్పలబండ సర్వేనెంబర్ 315 లో మాజీ నక్సలైట్లకు కేటాయించిన స్థలాన్ని లోచర్ల విజయభాస్కర్ రెడ్డి కబ్జా చేశాడని, అతని కబంధ హస్తాల నుంచి మా భూములకు విముక్తి కల్పించాలని మాజీ నక్సలైట్, ధరణి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నరేంద్రబాబు అలియాస్ రాజారాం డిమాం డ్ చేశారు. బుధవారం అసోసియేషన్ సభ్యులు, మాజీ నక్సలైట్లు పుట్టపర్తి ఆర్డీఓ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. అనంతరం ఆర్డీఓ సువర్ణ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ నక్సలైట్ రాజారాం మాట్లాడుతూ 14 సంవత్సరాల క్రితం మాజీ నక్సలైట్లమైన మేము పునరావాసం కోసం ధరణి వెల్ఫేర్ అసోసియేషన్ పేరిట భూమి కొనుగోలు చేసి నివాసాలు ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. మమ్మల్ని లోచర్ల విజయ భాస్కర్ రెడ్డి నమ్మించి భూములను ఆక్రమించి, అనర్హులకు నుంచి లక్షలాది రూపాయలు తీసుకొని పట్టాలు ఇప్పించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విజయ భాస్కరరెడ్డి తన తప్పును సరిదిద్దుకోకపోతే ధరణి వెల్ఫేర్ సొసైటీ సభ్యుల్లో తిరుగుబాటు వచ్చి ఆయనను పాతాళానికి తొక్కుతారని హెచ్చరించారు. ధరణి వెల్ఫేర్ సొసైటీ సభ్యులు ఇల్లు నిర్మించుకుం టుంటే విజయభాస్కర్ రెడ్డి గుండాలను పంపి భౌతిక దాడులు చేయించారని ఆరోపించారు. రాజకీయ పార్టీలు విజయ భాస్కర్ రెడ్డి వ్యవహార శైలిని గుర్తించాలని, అటువంటి వారికి వత్తాసు పలికితే ఆ రాజకీయ పార్టీలకే నష్టమన్నారు. నిజ నిర్ధారణ కమిటీ వేసి అధికారులు సమగ్ర విచారణ జరిపించి 12 సంవత్సరాలుగా ఉన్న ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో బహుజన రాష్ట్ర అధ్యక్షులు చంద్రాచర్ల హరి, హనుమన్న, బాలు, శ్రీరాములు, పెద్దన్న, కుళ్లాయప్ప, కేశవరెడ్డి, చలపతి, ముత్యాలు బాలరాజు ఆంజనేయులు, గోవిందు, నాగలక్ష్మమ్మ,సరస్వతి, లీలా బాయి, సావిత్రిబాయి,రంగా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం బేషరతుగా క్షమాపణ చెప్పాలి

## - 2013 భూ సేకరణ చట్టం అమలు చేసి రైతులకు న్యాయం చేయాలి

## - జిల్లా రైతు, వ్యవసాయ, కార్మిక, ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు డిమాండ్



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** రైతు సంఘం నాయకులపై అనుచిత వ్యాఖ్యలతో నోరు పరేసుకున్న... ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంపై బేషరతుగా క్షమాపణ చెప్పాలని జిల్లా రైతు, వ్యవసాయ, కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం నగరం లోని ఏపి రైతు సంఘం జిల్లా కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో రైతు సంఘాల జిల్లా ప్రధాన కార్యదర్శులు ఆర్ చంద్రశేఖరరెడ్డి, సి.మల్లికార్జున,రైతుకూలీ సంఘం జిల్లా కార్యదర్శి నాగరాజు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ నాగేంద్ర కుమార్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం క్రిష్ణమూర్తి మాట్లాడుతూ గుత్తి, పామిడి మండలాలలో ఏర్పాటు చేయబోతున్న సోలార్ ప్రాజెక్ట్ సంబంధించి జరుగుతున్న భూసేకరణ పరిశీలించే దుకు వెళ్లిన ఏపి రైతు సంఘం నాయకులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి పై గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం నోరు పారేసుకోవడం బాధాకరమన్నారు .అరగంటలో ఇక్కడి నుంచి ఖాళీ చేయకపోతే అక్కడికి వచ్చి చంపుతామని తరిమి తరిమి కొడతామని బెదిరించే విధంగా ఫోన్లో మాట్లాడారు. ప్రింట్, ఎలక్ట్రాన్ మీడియాలో ప్రసారం చేయలేని పదజాలంతో బూతు పురాణంతో బెదిరించారన్నారు. గుత్తిలో మీడియా సమావేశం ఏర్పాటు చేస్తే అక్కడికి ఆ పార్టీ నాయకులు కొంతమంది వచ్చి బెదిరించే విధంగా మాట్లాడటం జరిగిందని, ఇంతలో మీడియా ప్రతినిధులు రావడంతో పక్కకు వెళ్లిపోయారన్నారు. గుంతకల్లు నియోజకవర్గం బేతాపల్లిలో సోలార్ ప్రాజెక్టు కొరకు పెద్ద ఎత్తున భూములను సేకరిస్తున్నారని, ఉపాధి కల్పన పేరుతో కంపెనీ యజమానులతో కుమ్మక్కై కోట్లాది రూపాయలు అక్రమ సంపాదనకు ఎమ్మెల్యే తమ అనుచరుల ద్వారా రైతులను మభ్యపెట్టి వారి అంగీకారం లేకున్నా బెదిరింపులకు దిగి కంపెనీకి భూములు ఇచ్చేందుకు చేస్తున్నారన్నారు. ఇది తెలియడంతో గ్రామాల్లో వెళ్లి క్షేత్రస్థాయి పరిశీలించేందుకు నాయకులపై ఈ రకమైన హెచ్చరికలు చేయడం సరికాదని ఎమ్మెల్యేకి రైతు సంఘం, కార్మిక, ప్రజాసంఘాల నాయకులు మీడియా మూలకంగా విజ్ఞప్తి చేశారు. 2013 భూ సేకరణ చట్టం ప్రకారం రైతులకు న్యాయమైన పరిహారం ఇవ్వాలని బలవంతంగా భూసేకరణ చేయవద్దని భూమి లీజు విధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతుల అభిప్రాయాలని గౌరవించాలని కోరారు. ఈకార్యక్రమంలో పండ్లతోటలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి వి శివారెడ్డి, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం నాగమణి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ ఉపాధ్యాయుడు మృతి



ముదిగుబ్బ, మేజర్ న్యూస్: స్థానిక పాత ఊరు లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడుగా విధులు నిర్వహిస్తున్న నరసింహులు (53) అనంతపురంలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. దివ్యాం గుడైన నరసింహులు సుమారు 15 సంవత్సరాలుగా మండలం లోని పలు పాఠశాలల్లో ఉపాధ్యాయుడుగా విధులు నిర్వహించారు. గత పది రోజులుగా జ్వరంతో బాధపడుతూ జిల్లా కేంద్రం లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు బాధితులు తెలిపారు. మృతుని కుటుంబాన్ని ఎంఈఓ లు రమణప్ప, వెంకటాచలపతి పరామర్శించి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. అంత్యక్రియల నిమిత్తం ప్రభుత్వం తరపున బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు.

## శ్మశాన వాటికను తలపించేలా వలస పశు వైద్యశాల ఉపకేంద్రం



అమరాపురం మేజర్ న్యూస్ : మండల పరిధిలోని వలస పశు వైద్యశాల ఉపకేంద్రం పరిస్థితి స్మశాన వాటికను తలపించేలా పశువైద్యశాల దర్శనం అసలు ఈ పశువైద్యశాలకు డాక్టర్ ఉన్నారా లేరా? ప్రజలు చర్చించుకుంటున్నారు. అసాంఘిక కార్యకలాపాలకు నిలయమైందని ప్రజలు చర్చించుకున్నారు, వలస గ్రామంలో దాదాపుగా 6000, గొర్రెలు మేకలు, ఆవులు గేదెలు తదితర వంటి జంతువులు ఉన్నాయి. ఇతర వ్యాధులు మూగజీవులకు పశువులకు ఇతర ఏదైనా వ్యాధులు సోకితే సరి హద్దు ప్రాంతం పక్క రాష్ట్రమైన కర్ణాటక రాష్ట్రం పురుషరామపురం కు వెళుతుంటారని గొర్రె కాపర్లు పాడి ఆవుల రైతులు ఇతర ప్రాంతానికి వెళ్లి మందులు తెచ్చి తెచ్చుకుంటున్నారని ఆవేదన తో తెలిపారు. వేల కొలదిలో ఆవులు గేదెలు ఈ గ్రామంలో పాడి పశువులు ఉన్నాయి. పిరప సముద్రము, నడలుడము, వలస మూడు గ్రామాలను కలిపి వేలలో గొర్రెలు ఆవులు ఉన్నాయి, ప్రజా ప్రతినిధులు ఇప్పటికైనా మేలుకొని పశు వైద్య అధికారిని నియమించాలని ప్రజలు కోరుతున్నారు. అనేకసార్లు ప్రజాప్రతినిధులకు మేము విన్నవించుకున్నామని కానీ ఇప్పటికైనా పశువు వైద్యాధికారిని రెగ్యులర్గా నియమించాలని ప్రజలు చర్చించుకుంటున్నారు సకాలంలో పశు వైద్యాధికారిని నియమించాలని గొర్రెల కాపర్లు డిమాండ్ చేశారు.

## విద్యుత్ షాక్‌తో వ్యక్తి దుర్మరణం



నల్లమాడ, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని పులగంపల్లి గ్రామంలో విద్యుత్ షాక్ గురై వల్లిపి విజయభాస్కర్ (42) మృతి చెంది నట్లు కుటుంబ సభ్యు లు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. వారి తెలిపిన వివరాల మేరకు.. విజయ భాస్కర్ ఓ వ్యక్తి ఇంటి నుంచి ఇనుప నిచ్చెనను తీసుకు వస్తుండగా ప్రమాదవ శాత్తు 11 కెవి కరెంటు తీగలకు తగిలి అక్కడకక్కడనే మృతి చెందినట్లు తెలిపారు. పోలీసులు సంఘటన స్థలాన్ని సందర్శించి మృతి చెందిన విజయ భాస్కర్ మృతదేహాన్ని కదిరి ప్రభుత్వ ఆసుపత్రి తరలించి శవ పంచనామా నిర్వహించి కుటుంబ సభ్యులకు మృత దేహాన్నిఅప్పగించారు. కేసు నమోదు చేసు కొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ సత్యనారాయణ తెలిపారు. విజయభాస్కర్ వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవనం సాగించేవాడని, మృతునికి ఇరువురు పిల్లలు, భార్య ఉన్నారు.

## ఘనంగా శ్రీరామ రెడ్డి జయంతి వేడుకలు

### - హాజరైన పావగడ ఎమ్మెల్యే వెంకటేష్



మడకశిర, రూరల్ : మండల పరిధిలోని నీలకంఠాపురం గ్రామంలో సిడబ్ల్యుసి సభ్యులు రఘువీరారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం స్వాతంత్ర సమరయోధులు మాజీ పార్లమెంట్ సభ్యులు శ్రీరామరెడ్డి 120వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కర్ణాటక రాష్ట్రం పావగడ ఎమ్మెల్యే వెంకటేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు క్రికెట్ టోర్నమెంట్ ను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సి డబ్ల్యు సి సభ్యులు రఘువీరారెడ్డి స్వయానా బౌలింగ్, బ్యాటింగ్ చేసి అలరించారు. ఈ కార్యక్రమం లో క్రీడాకారులు, గ్రామస్తులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థికి ఆర్థిక సాయం అందించిన అల్ ఇందాద్ చారిటబుల్ ట్రస్ట్

హిందూపురం అర్బన్ మేజర్ న్యూస్: హిందూపురం పట్టణంలో 7వ తరగతి చదువుతున్న హర్షవర్ధన్ అనే విద్యార్థికి ఇంట్లో ఆర్థికంగా చాలా ఇబ్బందుల్లో ఉన్నారనీ తెలుసుకొని అల్ - ఇందాద్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు వెంటనే స్పందించి వారికి 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగింది , ట్రస్ట్ అధ్యక్షుడు ఎండిఎస్ అమన్ మాట్లాడుతూ, వారి తల్లిదండ్రులకి ధైర్యం చెప్పి, పిల్లలకి ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలియ జేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షుడు ఎం. డి .ఎస్ అమన్, ఉపా ప్రెసిడెంటు సాదిక్, రిహాన్, ఇషాన్ తదితరులు పాల్గొన్నారు. ఎవరికైనా సహాయం అవసరమైతే అల్ ఇందాద్ ట్రస్ట్ సభ్యులను సంప్రదించాలని కోరారు.

## గ్రాండ్ మాస్టర్‌గా చేయాలని ఉంది

### అంతర్జాతీయ చదరంగపు ఫిడే రాపిడ్ రేటింగ్‌లో టాప్‌లో జితేష్



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:చదరంగపు పోటీలలో గ్రాండ్ మాస్టర్ గా నిలవాలని మా ఆకాంక్ష అని తల్లిదండ్రులు ఎం నందకిషోర్ స్వాతి పేర్కొన్నారు. ప్రపంచ చదరంగ సమాఖ్య (ఫిడే) , అఖిల భారత చదరంగ సమాఖ్య (ఏఐసిఎఫ్) సంయుక్తంగా సెప్టెంబర్ 1వ తేదీన విడుదల చేసిన చదరంగం జాబితాలో అనంతపురంలోని రామ్ నగర్ లోని మంచికంటి నందకిషోర్ స్వాతి దంపతుల కుమారుడుమంచికంటి జితేష్ ఇంటర్నేషనల్ ఫిడే ర్యాపిడ్ రేటింగ్ 1449 ను సాధించడం జరిగిందని తెలిపారు. గత నెల బెంగళూరు లో నిర్వహించిన ఇంటర్నేషనల్ ఫిడే ర్యాపిడ్ రేటింగ్ టోర్నమెంట్ లో ప్రతిభ చూపించి రాణించడంతో ఇంటర్నేషనల్ ఫిడే ర్యాపిడ్ రేటింగ్ 1449 సాధించాడు. అని నందకిషోర్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీనియస్ ఇనిస్టిట్యూట్ తరపున జితేష్ ను పంపడం జరిగిందని అన్నారు. ఆసక్తి గల విద్యార్థులు సాయంత్రం 5: గంటల నుండి 8 గంటల వరకు శిక్షణ ఇవ్వబడుతుందన్నారు. మరిన్ని వివరాలకు నెంబర్ కు 9550370820 సంప్రదించాలన్నారు.



## యూపీవీసీ అల్యూమినియం గ్లాస్ విండోస్ వర్క్ ప్రొఫైల్స్ షాపును ఆదరించండి

అమరాపురం మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన అమరాపురంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఎదురుగా మంజు ప్రొఫైల్స్ యుపివిసి అల్యూమినియం గ్లాస్ విండోస్ షాపును బుధవారం స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ కృష్ణమూర్తి, ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షులు గణేష్, మాజీ జెడ్పిటిసి నరసింహామూర్తి తదితరులు పాల్గొన్నట్లు ప్రొప్రైటర్ నవుణెఅక్కి మంజునాథ్ తెలిపారు. ఈ సందర్భంగా మంజునాథ్ మాట్లాడుతూ మండల ప్రజలకు యు పి వి సి , అల్యూమినియం కిటికీల ఏర్పాటుకు సోదర ప్రాంతాలకు ఈ ప్రాంతం నుండి వెళ్లేవారు ప్రజల అవసరాలను గుర్తించి షాప్‌ను ప్రారంభించినట్లు మండల ప్రజల సద్వినియోగం చేసుకోవాలని అలానే ఆదరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ??. ఈరన్న, టిడిపి నాయకుడు డీలర్ నాగరాజు,హనుమంతరాయ పాల్గొన్నారు.

## అనుమానాస్పదస్థితిలో వృద్ధురాలు మృతి



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : కళ్యాణదుర్గం మండలం కామక్కపల్లి ఫారెస్ట్ ప్రాంతంలో అనుమానస్పద స్థితిలో వృద్ధురాలు మృతి చెందినట్లు గమనించిన పలువురు, స్థానికంగా ఉన్న పోలీసులకు సమాచారం అందించారు. ఎవరైనా చంపి ఉంటారా లేక అనుమానాస్పదంగా చనిపో యిందా అనేదానిపై పూర్తిస్థాయిలో విచారణ చేస్తున్నట్లు కళ్యాణదుర్గం రూరల్ పోలీసులు తెలియజేశారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసినట్లు సిఐ వంశీకృష్ణ తెలియజేశారు.

## ఉచిత వాస్తు సలహాలకు విశేష స్పందన



మడకశిర,మేజర్ న్యూస్: స్థానిక పట్టణ పరిధిలోని పెనుగొండ ప్రధాన రహదారి వద్ద ఉన్న శ్రీ భూమానంద ఆశ్రమంలో ప్రముఖ వాస్తు పండిట్ ధనుంజయ స్వామి ఆధ్వర్యంలో బుధవారం ఆశ్రమంలో నిర్వహించిన ఉచిత వాస్తు సలహాలకు విశేష స్పందన లభించిందని ధనుంజయ స్వామి తెలిపారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక,తెలంగాణ ప్రాంతాలకు చెందిన వారు ఆశ్రమంలో నిర్వహించిన ఉచిత వాస్తు సలహాలలో భాగంగా గృహ నిర్మాణాలు, షాపింగ్ కాంప్లెక్సు తదితర నిర్మాణాల కోసం, ప్రస్తుతం నివసిస్తున్న ఇళ్లలో అదేవిధంగా షాపులలో వాస్తు దోషాలతో ఇబ్బంది పడుతున్న వారికి వాస్తు నివారణ కోసం వాస్తు సూచనలు సలహాలను ఇవ్వడం జరిగిందన్నారు. సుదూర ప్రాంతాల నుండి విచ్చేసిన వారికి ఆశ్రమంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించామని స్వామీజీ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వామీజీ శిష్య బృందం, ఆశ్రమ సిబ్బంది, భక్తాదులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తృటిలో తప్పిన పెను ప్రమాదం



మడకశిర, మేజర్ న్యూస్: స్థానిక పట్టణ పరిధిలో ఉన్న శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి దేవస్థానం సమీపంలో ఉన్న పెట్రోల్ బంక్ వద్ద బుధవారం పావగడ నుండి బెంగళూరు వెళ్తున్నా కె ఎస్ ఆర్ టి సి బస్సు బ్రేకులు ఫెయిల్ అయి అదుపుతప్పి పొలాల్లోకి దూసుకెళ్లింది. డ్రైవర్ చాకచక్యంగా బస్సును అదుపు చేయడంతో ప్రయాణికులు ప్రమాదం నుండి బయటపడ్డారు.

# ఘనంగా ఎంపీ పార్థసారథి జన్మదిన వేడుకలు

**పరిగి మేజర్ న్యూస్:** మండలంలోని ధనాపురం గ్రామంలో బుధవారం సాయంకాలం టీడీపీ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో హిందూపురం ఎంపీ పార్థసారథి 66వ జన్మదిన వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు.10కేజీలు కేకు కట్ చేసి పంచిపెట్టారు. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, బి.కే. పార్థసారథి రాజకీయ జీవితంలో ఎన్నో విజయాలను సాధించి, పెనుగొండ నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి రాష్ట్రంలో పెనుగొండకు ప్రత్యేక స్థానాన్ని తీసుకొచ్చారని పేర్కొన్నారు. జడ్పీ చైర్మన్‌గా, ఎమ్మెల్యేగా, ఎంపీగా పనిచేస్తూ పార్టీ కార్యకర్తలకు అండగా నిలబడి, టిడిపి బలోపేతానికి కృషి చేశారని నాయకులు గుర్తుచేశారు. భవిష్యత్తులో మరిన్ని బాధ్యతలు చేపట్టి రాష్ట్ర అభివృద్ధికి పార్థసారథి కొనసాగించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో నీలకంఠ రెడ్డి, సంజీవ ప్రతాపరెడ్డి సంజీవ శంకరప్ప మద్దిలేటి రామాంజినేయులు నాయకులు అభిమానులు గ్రామస్థులు పాల్గొన్నారు.



## వైద్య సిబ్బంది విధులు సక్రమంగా నిర్వహించేలా చర్యలు చేపట్టండి



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండలంలోని తరిమెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది నిత్యం ప్రజలకు అందుబాటులో వుండేలా చర్యలు చేపట్టాలని భారతీయ భీమ్ సేన ఆధ్వర్యంలో వైద్య అధికారి డాక్టర్ శంకర్ నాయక్ కి వినతిపత్రం అందించారు.ఈసందర్భంగా సంఘం వ్యవస్థాపకులు జై భీమ్ రామాంజనేయులు,ఐక్య మాదిగ సమాజ్ వ్యవస్థాపకులు వంకరాజ్ కాలువ వెంకటేశులు మాట్లాడుతూ తరిమెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది ఎంతమంది ఉన్నారు.వారిలో నర్సులు ఎంత మంది వారు ఏ సమయానికి వస్తున్నారో ఏ సమయానికి వెళు తున్నారో తెలపాలని కోరారు.రాత్రి సమయంలో నైట్ డ్యూటీ సిబ్బంది పని చేస్తున్నారా లేదో పరిశీలించాలని కోరారు. నాలుగవ తరగతి ఉద్యోగస్తులు విషయాలు స్పష్టత ఇవ్వాలని వైద్య అధికారి డాక్టర్ శంకర్ నాయక్ కు విన్నవాస్తున్నట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నూతలపాటి ప్రభాకర్, భారతీయ భీమ్ సేన జిల్లా యూత్ ప్రెసిడెంట్ ఎంసీ రాజు తదితరులు పాల్గొన్నారు.

## రుద్రంపేట పంచాయతీలో ఘనంగా వైయస్సార్ వర్ధంతి

అనంతపురం, మేజర్ న్యూస్ : పంచాయతీ రాజ్ విభాగం వైఎస్ఆర్సిపి రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఎం ఎస్ ఎస్ సాదిక్ వలి మరియు రుద్రంపేట పంచాయతీ నాయకులు కార్యకర్తల ఆధ్వర్యంలో రుద్రంపేట పంచాయతీ అలమూరు రోడ్డు చంద్రబాబు నగర్ సర్కిల్లో ఉన్న వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి 16వ వర్ధంతి సందర్భంగా ఎంపీటీసీ మహబూబ్ బీ గారు రుద్రంపేట పంచాయతీ వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు ఘన నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ వెంకటేష్, బీసీ సెల్ నగర కార్యదర్శి ఆవేట రామ్మూర్తి, మాజీ సింగిల్ విండో ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి సుధీర్ రెడ్డి రమణారెడ్డి సంజీవులు నాగరాజు అక్కమ్మ జయమ్మ కాజా పుట్టగడ్డ నాగరాజు వెంకట రాముడు పరంధామ పాల్గొన్నారు.



## మండలాభివృద్ధికి సహకరించండి

**– మండల సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ హనుమంతరెడ్డి**



రాయదుర్గం, మేజర్ న్యూస్: అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా కూటమి ప్రభుత్వం ముందుకెళుతోందని, మండల అభివృద్ధికి సభ్యులు తమవంతు సహకారం అందించాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ ఉండాల హనుమంతరెడ్డి కోరారు. స్థానిక మండలపరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో ఎంపీపీ విద్యావతి అధ్యక్షతన బుధవారం మండల సర్వసభ్యసమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయా శాఖల మండలాధికారులు తమ తమ ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. ప్రస్తుతం 1వ తేదీ నుండి 16వ తేదీ వరకు అందిస్తున్న నిత్యావసర సరుకులు ఇకపై నెలమొత్తం అందజేయడానికి ప్రభుత్వం నిర్ణయించిందని, త్వరలోనే రేషన్ కార్డులకు బదులుగా స్మార్ట్ కార్డులు అందజేస్తామని తహసీల్దార్ నాగరాజు వివరించారు. అనంతరం మార్కెట్ కమిటీ చేర్మెన్ మాట్లాడుతూ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిలో ఎంపీటీసీ, సర్పంచ్ లు కూడా తమ వంతు సహకారం అందిస్తే, ప్రజలకు ఎన్నో మౌళిక వసతుల కల్పనకు అవకాశం ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీలు శాంతాబాయి, అరుణ్ కుమార్, జడ్పీటీసీ మల్లికార్జున, ఎంపీడీఓ కొండన్న, తహసీల్దార్ నాగరాజుతో పాటు వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, పంచాయితీ కార్యదర్శులు, సర్పంచ్ లు, ఎంపీటీసీలు, కో ఆప్షన్ సభ్యులు సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## విద్యుత్ కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి..

**– ఏపీ విద్యుత్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర కోఆర్డినేటర్ రవి నాయక్**

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఏళ్ల తరబడి రాష్ట్రంలో విద్యుత్ శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని ఏపీ విద్యుత్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (3045) రాష్ట్ర కోఆర్డినేటర్ రవి నాయక్ డిమాండ్ చేశారు. బుధవారం నగరంలోని ప్రెస్ క్లబ్ లో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రొద్దం హనుమంత రాయుడు అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రవి నాయక్ మాట్లాడుతూ విద్యుత్ శాఖలో అనేక సంవత్సరాలుగా కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగ భద్రత లేక చాలీచాలని వేతనాలతో దుర్భర జీవితాలను గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్ట్ లేబర్ యాక్ట్ ప్రకారం శాశ్వత అవసర పనుల్లో కాంట్రాక్టు విధానం కొనసాగకూడదని, ఇండస్ట్రియల్ డిస్ప్యూట్స్ యాక్ట్ ప్రకారం 240 రోజులు నిరంతరంగా పనిచేసిన ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని చట్టం చెబుతుందన్నారు. విద్యుత్ కాంట్రాక్టు ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో విద్యుత్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



## అంగన్వాడి కేంద్రంలో పౌష్టిక వారోత్సవాలు

### పిల్లలను తల్లిదండ్రులు క్రమశిక్షణతో పెంచాలి - సిడిపిఓ పద్మావతి



**కంబదూరు, మేజర్ న్యూస్ :** కంబదూరు మండలంలోని వంటరెడ్డి పల్లి గ్రామంలో బుధవారం అంగనవాడి కేంద్రంలో పౌష్టిక ఆహార వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిడిపిఓ పద్మావతి, సూపర్వైజర్ పద్మజ పాల్గొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులతో సిడిపిఓ పద్మావతి మాట్లాడుతూ మండలంలోని పలు అంగన్వాడి కేంద్రాలలో అంగన్వాడీ టీచర్లు ప్రతిదినం విద్యార్థులకు క్రమశిక్షణతో పాటు విద్యాబుద్ధులు నేర్పి, క్రమశిక్షణతో తల్లిదండ్రులను గౌరవించే విధంగా విద్యార్థులకు బోధించాలని సిడిపిఓ పద్మావతి, సూపర్వైజర్ పద్మజ, అంగన్వాడి ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థుల పట్ల తల్లిదండ్రుల శ్రద్ధ వహించి, పిల్లల భవిష్యత్తుకు బాటలు వేయాలని తల్లిదండ్రులకు ఆమె సూచించారు. అనంతరం మహిళల పట్ల తల్లిదండ్రుల పట్ల విద్యార్థులు సక్రమ మార్గంలో నడిచే బాధ్యత అంగన్వాడి టీచర్లకు ఉందని అన్నారు. ప్రతి విద్యార్థిని తన పిల్లలగా భావించి పౌష్టిక ఆహారంతో పాటు విద్య ఆరోగ్య పట్ల అవగాహన కల్పించే బాధ్యత ఉపాధ్యాయులకు ఉందని ఆమె పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా మహిళలపై యాసిడ్ దాడులు, హత్యాయత్నాలు, జరుగుతున్నాయని అన్నారు. ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు ప్రతిదినము విద్యార్థులకు క్రమశిక్షణతో పాటు సక్రమ మార్గంలో నడిపించేందుకు విద్యార్థుల తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు రాధమ్మ, ధనలక్ష్మి, విమల, వారితో పాటు విద్యార్థులు తల్లిదండ్రులలో కలిసి వంట రెడ్డిపల్లి అంగన్వాడి కేంద్రంలో పౌష్టిక ఆహార వార్షికోత్సవం ఘనంగా జరుపుకున్నారు. అదేవిధంగా విద్యార్థులకు బాలమృ తం పౌష్టిక ఆహారాన్ని తినిపిస్తే విద్యార్థులకు ఆరోగ్యంతో పాటు, తెలివితేటలు ఎక్కువగా పెరుగుతాయని ఆమె అన్నారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి సిడిపిఓ పద్మావతి ప్రతిజ్ఞ చేయించారు.



## గణేష్ లడ్డు వేలం

**హిందూపురం మేజర్ న్యూస్:** వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా హిందూపురం మున్సిపల్ పరిధిలోని చౌడేశ్వరి కాలనీలో ఏర్పాటుచేసిన మిర్చి వినాయక విగ్రహ లడ్డు రూ.50 వేల కు వేలం పాటలో దక్కించుకున్న మేస్త్రి సురేష్ రెడ్డి, ఈ సందర్భంగా మిర్చి వినాయకుడికి వారం రోజులుగా విశేష పూజలు నిర్వహించారు, అశేష జన సందోహం నడుమ ఎంతో భక్తిశ్రద్ధలతో వినాయక విగ్రహాన్ని ఊరేగింపు గావించి నిమజ్జన కార్యక్రమం చేపట్టారు, అనంతరం కమిటీ ఆధ్వర్యంలో వినాయక మండపం వద్ద స్వామివారి (లడ్డు )ప్రసాదం వేలం పాట పాడారు, స్వామి వారి ప్రసాదం కోసం పలువురు పోటీ పడగా అందులో మేస్త్రి సురేష్ రెడ్డి రూ.50 వేల కు వేలం పాట పాడి స్వామివారి ప్రసాదం దక్కించుకున్నారు, ఈ సందర్భంగా కమిటీ సభ్యులు సురేష్ రెడ్డికి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఉద్యాన పంటల సీజన్‌లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై శిక్షణ



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కాలువపల్లి రైతు సేవ కేంద్రం నందు ఉద్యాన పంటలలో సీజనల్ వారీగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు సస్యరక్షణ మరియు చీడపీడల నివారణలపై శిక్షణ కార్యక్రమం బుధవారం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా యుగంధర్ ( ఉద్యాన శాస్త్రవేత్త ) కృషి విజ్ఞాన కేంద్రంలో మాట్లాడుతూ ప్రస్తుతం ఉద్యాన పంటలో తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలు, చీడపీడల నివారణ చర్యల గురించి రైతులకు వివరించడం జరిగింది. ఉద్యాన అధికారి, కృష్ణ తేజ మాట్లాడుతూ ఉద్యాన శాఖ 2025- 26 ఆర్థిక సంవత్సరం సంబంధించి పథకాలైన ఎమ్ఐ డి హెచ్ లో కొత్త తోటల విస్తరణ కింద నేరేడు, మామిడి, ఫార్మపాండ్స్, సోలార్ కోల్డ్ రూమ్స్, కోల్డ్ స్టోరేజస్, ఆర్ కే వైలో శాశ్వత పందిర్లు ( ద్రాక్ష, కాకర, బీర ), ప్లాస్టిక్ క్రేట్స్ టమాటో (100) మామిడి (250) ఒక హెక్టారుకి బాక్సులు కొని బిల్ ఇచ్చినట్లుయితే వారికీ 40-50% రాయితీ కల్పిస్తున్నట్లు తెలిపారు. ముక్యంగా ఎస్సీ, ఎస్టీ లకు మొదటి ప్రాధాన్యత ఉంటుందన్నారు. అనంతరం క్షేత్రస్థాయిలో ఉధ్యాన పంటలను పరిశీలించారు. రైతులకు ఉన్న సందేహాలను కూడా అడిగి తెలుసుకున్నారు. ఉద్యాన పథకాలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉధ్యాన అధికారి, డి. ఉమాదేవి రైతులతో ముఖాముఖి సమావేశం నిర్వహించి రైతులతో కలిసి అరటి తోట మరియు చీనా తోటలను పరిశీలించి రైతులు పంటల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాస్త్రవేత్త ( కృషి విజ్ఞాన కేంద్రం) యుగంధర్, ఉధ్యాన అధికారి కృష్ణ తేజ రైతు సేవ కేంద్రం సిబ్బంది మరియు గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది.

## విద్యార్థులు మెరుగైన ఉత్తీర్ణత సాధించి, ఉన్నత స్థాయికి ఎదగాలి

### డిప్యూటీ వోకేషనల్ విద్యాధికారి వెంకటరమణ నాయక్



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రెండేళ్ల ఇంటర్ విద్యా బోధన విద్యార్థిని విద్యార్థుల భవిష్యత్తుకు ఒక కీలకమైన అంశమని, ప్రతి ఒక్కరూ కష్టపడి చదివి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరచాలని డిప్యూటీ వోకేషనల్ విద్యాధికారి వెంకటరమణ నాయక్ తెలిపారు. బుధవారం డిప్యూటీ ఒకేషనల్ విద్యాధికారి వెంకటరమణ నాయక్ స్థానిక ఎస్.కె ప్రభుత్వ బాలురు, బాలికల కళాశాలను సందర్శించారు. విద్యార్థులను సమావేశపరిచి పలు అంశాల పట్ల వారికి అవగాహన కల్పించారు. క్రమశిక్షణతో పాటు అధ్యాపకులు బోధించే పాఠ్యాంశాల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. ముఖ్యంగా విద్యార్థులు పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలని సూచించారు. భవిష్యత్తును నిర్దేశించుకుని చదువుపై దృష్టి సారిస్తే ఉన్నత స్థాయికి చేరుకోవడం కష్టమేమి కాదని ప్రోత్సహించారు. పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించి కళాశాలకు పేరు ప్రతిష్ఠలు సాధించి పెట్టాలని డిప్యూటీ ఒకేషనల్ విద్యాధికారి వెంకటరమణ నాయక్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ షాషావలి, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.